


Truth of News
PRGI Reg No: APTEL/26/A4781
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

అన్నమయ్య జిల్లా | సంపుటి: 03 | సంచిక : 14 | శనివారం 22 ఆగస్టు 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## సీజేపీ బృందంపై బీజేపీ గూండాల దాడి

### ప్రేక్షకుల్లా పోలీసులు : అభిజీత్ దీప్కే

**జైపూర్ – సూర్య వాస్తవం :**
తమ బృందంపై దాడి జరుగుతున్నా పోలీసులు ప్రేక్ష?కులుగా ఉండిపోయారని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే విమర్శించారు. 'స్కూల్ ఠీక్ కరో' ప్రచారంలో భాగంగా జైపూర్‌లోని రాంపుర కన్వర్‌పుర గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించేందుకు వెళ్లిన సీజేపీ బృందాన్ని బీజేపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. సీజేపీ సహ–కన్వీనర్ అశుతోష్ రాంకాతోపాటు పార్టీ కార్యకర్తలపై వారు దాడికి దిగారు. అనంతరం సీజేపీ కార్యకర్తలను గ్రామం నుంచి బయటకు పంపించినట్టు తెలుస్తోంది. ఈ వార్తలపై అభిజీత్ దీప్కే శుక్ర




వారం రాజస్తాన్ పోలీసులపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించేందుకు వెళ్లిన సీజేపీ వాలంటీర్లపై దాడులు జరుగుతున్నా రాజస్తాన్

- మిగతా 2లో..

## కంప్లైంట్ ఇస్తే తీసుకోరా...

### పోలీస్ స్టేషన్ ఎదుట రాహుల్ గాంధీ ధర్నా

- విద్యార్థులపై పెల్లెట్ గన్స్ వాడకం పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి
- బాధితుడితో కలిసి పోలీస్ స్టేషన్ ఎదుట రాహుల్ గాంధీ ధర్నా
- దాదాపు ఏడున్నర గంటల పాటు ఆందోళన
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి
- విద్యార్థులపై పెల్లెట్ గన్స్ వాడకంపై సమాధానం చెప్పాలని డిమాండ్
- దిగొచ్చిన ఢిల్లీ పోలీసులు...? ఎఫ్ఐఆర్ నమోదు



**న్యూఢిల్లీ – సూర్య వాస్తవం**
నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇటీవల సీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన పార్లమెంట్ మార్చ్‌లో విద్యార్థులపై పెల్లెట్ గన్స్ వాడకంపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కాంగ్రెస్ నేతలు, బాధిత కుటుంబం ఆందోళన చేపట్టింది. శుక్రవారం పార్లమెంట్

- మిగతా 2లో..



## ఆరు నెలల గరిష్ఠానికి వాణిజ్య లోటు

### – సరుకు దిగుమతుల పెరుగుదల ప్రభావం

**న్యూఢిల్లీ – సూర్య వాస్తవం :**
దేశ ఆర్థిక వ్యవస్థకు ఆందోళన కలిగించే విధంగా భారత్ వాణిజ్య లోటు భారీగా పెరిగింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, అంతర్జాతీయ రవాణా వ్యయాల పెరుగుదల నేపథ్యంలో జులైలో దేశ వస్తు వాణిజ్య లోటు 31.98 బిలియన్ డాలర్లకు చేరింది. ఇది ఆరు నెలల గరిష్ఠ స్థాయి కావడం ఆందోళనకరం. జూన్‌లో నమోదైన 30.43 బిలియన్ డాలర్లతో పోలిస్తే లోటు మరింత పెరిగింది. ఆర్థికవేత్తలు అంచనా వేసిన 30.20 బిలియన్ డాలర్ల కంటే కూడా ఇది అధికం కావడం ఆందోళన కలిగిస్తోంది. దిగుమతుల వేగం పెరగడమే వాణిజ్య లోటు విస్తరణకు ప్రధాన కారణంగా నిలిచింది. జులైలో దేశ దిగుమతులు 76.22 బిలియన్ డాలర్లకు చేరాయి. జూన్‌లో ఇవి 70.84 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ముఖ్యంగా ఎలక్ట్రానిక్ వస్తువులు, బంగారం దిగుమతులు భారీగా పెరగడం విదేశీ మారకద్రవ్యంపై ఒత్తిడిని పెంచుతోంది. ఎలక్ట్రానిక్ వస్తువుల దిగుమ తులు 44 శాతానికి పైగా పెరిగి 14.37 బిలియన్ డాలర్లకు చేరగా, బంగారం దిగుమతులు దాదాపు 5 శాతం పెరిగి 4.16 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.

**రూపాయిపై ఒత్తిడి..**
దిగుమతుల పెరుగుదల ప్రభావం దేశ విదేశీ మారకద్రవ్య నిల్వలు,

## 'వికసిత్ భారత్' సరే.. 'ఉద్యోగ భారత్' ఎక్కడ?

దేశంలో ఏటా లక్షలాది మంది యువత డిగ్రీలు, పీజీలు పూర్తి చేస్తున్నారు. కానీ చదువుకు తగ్గ ఉద్యోగం, ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యం మధ్య భారీ అంతరం కొనసాగుతోంది. 'వికసిత్ భారత్–2047' అంటూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పెద్ద లక్ష్యాలను ప్రకటిస్తున్న వేళ.. సొంత ప్రభుత్వ విధాన సంస్థ అయిన 'నిటి ఆయోగ్' నివేదికే 'విద్య--నైపుణ్యం--ఉద్యోగ మార్కెట్' మధ్య ఉన్న తీవ్రమైన అసమతుల్యతను బయటపెట్టింది. ఇప్పుడిదే అనేక ప్రశ్నలు రేకెత్తిస్తోంది.

- డిగ్రీలు పూర్తవుతున్నా.. యువతకు నైపుణ్యాలు కరువు
- స్కిల్ ఇండియా, మేకిన్ ఇండియా అంటూ మోడీ సర్కారు నినాదాలు..
- దేశంలో విద్య-ఉపాధి మధ్య అంతరాలు.. 'నిటి ఆయోగ్' తాజా నివేదికలో కీలక విషయాలు
- యువతకు కావాల్సింది నినాదాలు కాదు.. ఉద్యోగాలు
- దానితోనే దేశానికి భవిష్యత్తు : మేధావులు, నిపుణులు




**న్యూఢిల్లీ – సూర్య వాస్తవం :**
భారత్‌లో విద్యావంతుల సంఖ్య పెరుగుతున్నా.. ఆ విద్య యువతకు నాణ్యమైన ఉపాధిగా మారడం లేదు. నిటి ఆయోగ్ తాజా నివేదిక ఈ విషయాన్ని స్పష్టం చేసింది. 'రీఇమేజినింగ్ స్కిల్లింగ్ ఫర్ వికసిత్ భారత్ 2047' పేరుతో ఆగస్టు 18న విడుదల చేసిన నివేదికలో దేశ విద్యా వ్యవస్థ, నైపుణ్య శిక్షణ, ఉద్యోగ మార్కెట్ మధ్య 'అనుసంధాన లోపం' (ఫండమెంటల్ డిస్‌కనెక్ట్) ఉందని నిటి ఆయోగ్ పేర్కొంది. ఇది కేవలం నిరుద్యోగ సమస్య కాదనీ, విద్యార్థులు ఏండ్ల తరబడి చదివి డిగ్రీలు సంపాదించిన తర్వాత కూడా ఉద్యోగానికి అవసరమైన ప్రాక్టికల్ నైపుణ్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని నివేదిక వివరిస్తోంది.

**డిగ్రీ ఉంది.. కానీ ఉద్యోగానికి సరిపడే నైపుణ్యం ఎక్కడ?**
2024–25 ఆర్థిక సర్వేలోని గణాంకాలను నిటి ఆయోగ్ ప్రస్తావించింది. గ్రాడ్యుయేట్ స్థాయి విద్య ఉన్న వారిలో 8.25 శాతం మంది మాత్రమే హై–కాంపిటెన్సీ నైపుణ్యాలు అవసరమైన ఉద్యోగాల్లో ఉన్నట్టు ఆర్థిక సర్వేలోని విద్య--ఉద్యోగ నైపుణ్యాల గణాంకాలను వెల్లడించింది. మరో 38.23 శాతం మంది

- మిగతా 2లో..



## నేడు కేరళకు పవన్ కల్యాణ్

### - ఆపరేషనైన భుజానికి ఆయుర్వేద చికిత్స

**అమరావతి – సూర్య వాస్తవం**
వైద్యుల సూచనల మేరకు ప్రత్యేక ఆయుర్వేద చికిత్స కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శనివారం కేరళ రాష్ట్రానికి వెళ్లనున్నారు. ఇటీవల ముంబైలో కుడిభుజం రోటేటర్ కఫ్ గాయానికి ఆయన శస్త్ర చికిత్స చేయించుకున్నారు. అనంతరం వైద్యులు రెండు నెలల పాటు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. కానీ పాలనా బాధ్యతల దృష్ట్యా ఆయన వారం రోజుల్లోనే క్యాంపు కార్యాలయానికి అందుబాటులోకి వచ్చారు. శాఖాపరమైన విధి నిర్వహణ, విశ్రాంతి లోపం కారణం శస్త్ర చికిత్స చేయించుకున్న భుజం భాగంలో వాపు పెరిగింది. దాంతోపాటు తీవ్రమైన జ్వరం రావడంతో ఇబ్బందిపడ్డారు. వైద్యుల సూచనల మేరకు తదుపరి చికిత్సలో భాగంగా ఆయుర్వేద థెరఫీ చేయించుకోవాలని నిర్ణయించారు.



## రాజస్థాన్‌లో భారీ ధర్నా చేపడుతాం:సీజేపీ

**హైదరాబాద్– సూర్య వాస్తవం :**
రాజస్థాన్ జైపూర్ లో తమ ప్రతినిధులపై దాడి చేసిన బీజేపీ గుండాలను 48 గంటల్లో అరెస్ట్ చేయాలని, లేనియెడల జైపూర్ లో భారీ ధర్నా చేపడుతామని కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) అధినేత అభిజిత్ దీప్కే మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గేదెల కొట్టంలో పిల్లలకు పాఠాలు బోధిస్తున్న విషయాన్ని వెలుగులోకి తెచ్చేందుకు సీజేపీ కార్యకర్త అశు తోష్ రంకా

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన రద్దు

### - రాజకీయ కోణంలో కేంద్రం అనుమతి నిరాకరణ

### - లండన్ నుంచి రేపు హైదరాబాద్‌కు రాక



**హైదరాబాద్– సూర్య వాస్తవం :**
కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ అనుమతి నిరాకరించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం అమెరికా పర్యటన రద్దయింది. సీఎం నేతృత్వంలోని ప్రతినిధి బృందం యూకే, అమెరికా దేశాల పర్యటనకు వెళ్లాల్సి ఉన్న విషయం తెలిసిందే. రాజకీయ కోణంలో అనుమతి నిరాకరించబడిందని కేంద్రం తెలిపిన నేపథ్యంలో రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనను రద్దు చేసుకున్నారు. ప్రస్తుతం ఆయన యూకేలో ఉన్నారు. అక్కడి నుంచి ఆదివారం హైదరాబాద్‌కు వస్తారు.
విధివిధానాలు, ప్రొటోకాల్ ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి యూకే,

- మిగతా 2లో..

## సీజేపీ బృందంపై
# బీజేపీ గూండాల దాడి

(మొదటిపేజీ తరువాయి)

పోలీసులు ప్రేక్షకులుగా ఉండిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలు పశువుల కొట్టాల్లో నిర్వహించడం పోలీసులకు సమస్యగా అనిపించడం లేదా అని ప్రశ్నించారు. పశువుల కొట్టాల్లో నిర్వహించడం సమస్యగా అనిపించలేదని, తమ కార్యకర్తలు ఆ పాఠశాలల్లోకి వెళ్లడం మాత్రం వారికి సమస్యగా మారిందని విమర్శించారు. గ్రామంలోని పాఠశాల భవనాన్ని అసురక్షితంగా ప్రకటించడంతో దాన్ని మూసివేసి, ప్రస్తుతం సమీపంలోని పశువుల కొట్టంలో తరగతులు నిర్వహిస్తున్నట్టు ఆయన అన్నారు. అశుతోష్ రాంకాతోపాటు సీజేపీ వాలంటీర్లపై బీజేపీ గూండాలు దాడి చేశారని, అశుతోష్‌తో పాటు ఇతర కార్యకర్తలు గాయపడ్డారని, కానీ పోలీసులు స్పందించలేదని మరో పోస్ట్‌లో పేర్కొన్నారు.

జైపూర్ జిల్లాలోని రెండు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించేందుకు సీజేపీ బృందం శుక్రవారం పర్యటించాల్సి ఉంది. రాజస్తాన్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లోకి ప్రజలు, మీడియా ప్రతినిధుల ప్రవేశంపై వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో ఈ పర్యటన జరిగింది. సీజేపీ గతంలో నిర్వహించిన పాఠశాలల తనిఖీల నేపథ్యంలో, సరైన కారణం లేకుండా బయటి వ్యక్తులు, మీడియా ప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలల్లోకి ప్రవేశించకుండా రాష్ట్ర విద్యాశాఖ ఆంక్షలు విధించినట్టు సమాచారం.

## ఆరు నెలల గరిష్ఠానికి
# వాణిజ్య లోటు

(మొదటిపేజీ తరువాయి)

రూపాయి విలువపై పడే అవకాశం ఉంది. వాణిజ్య లోటు ఎక్కువ కాలం కొనసాగితే దిగుమతుల కోసం విదేశీ మారకద్రవ్య డిమాండ్ పెరుగుతుంది. ఫలితంగా రూపాయిపై ఒత్తిడి పెరగడంతో పాటు విదేశీ పెట్టుబడుల ప్రవాహంపైనా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితికి ఇది అదనపు భారంగా మారవచ్చు.

**దిగుమతుల భారం..**

ఎగుమతులు కొంత పెరిగినప్పటికీ.. దిగుమతుల వేగాన్ని అధిగమించలేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. జులైలో వస్తు ఎగుమతులు 44.24 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇది 2022 జులైలో నమోదైన 38.34 బిలియన్ డాలర్ల మునుపటి గరిష్ఠాన్ని అధిగమించింది. అయితే భారీ దిగుమతుల కారణంగా ఎగుమతుల పెరుగుదల వాణిజ్య లోటును నియంత్రించలేకపోయింది. సేవల రంగంలో భారత్‌కు 16.95 బిలియన్ డాలర్ల మిగులు నమోదైనప్పటికీ, వస్తు వాణిజ్య లోటు పెరుగుదల ఆర్థిక వ్యవస్థకు సవాలుగానే మారుతోంది. ఏప్రిల్ నుంచి జులై వరకు అమెరికాకు 33.49 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను భారత్ ఎగుమతి చేసింది. అయితే అమెరికా విధించిన కొత్త సుంకాలు, అంతర్జాతీయ వాణిజ్య విధానాల్లో మార్పులు రానున్న నెలల్లో ఎగుమతులపై మరింత ఒత్తిడి తీసుకురావచ్చన్న ఆందోళన ఉంది.

**రవాణా వ్యయాల దెబ్బ..**

ఇదే సమయంలో పెరుగుతున్న సముద్ర రవాణా వ్యయాలు ఎగుమతిదారుల సమస్యలను మరింత తీవ్రం చేస్తున్నాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతలు, నౌకల కొరత, కంటైనర్ల లభ్యతలో సమస్యల కారణంగా అమెరికా, ఐరోపా, పశ్చిమాసియా మార్గాల్లో రవాణా ఛార్జీలు పెరిగాయి. దీంతో బియ్యం, వస్త్రాలు, ఔషధాలు, ఇంజనీరింగ్ ఉత్పత్తుల ఎగుమతిదారుల లాభదాయకత దెబ్బతింటోంది. రవాణాలో జాప్యం, షెడ్యూళ్లలో అనిశ్చితి కూడా ఎగుమతి రంగంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. దిగుమతులపై అధికంగా ఆధారపడటం, వాణిజ్య లోటు పెరుగుదల, అంతర్జాతీయ రవాణా వ్యయాల పెరుగుదల కలిసి భారత ఆర్థిక వ్యవస్థకు బహుళ ఒత్తిడిని సృష్టిస్తున్నాయి. దిగుమతుల నియంత్రణ, దేశీయ ఉత్పత్తి సామర్థ్యాల పెంపు, ఎగుమతులకు మద్దతు, రవాణా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని తాజా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

## రాజస్థాన్‌లో
## భారీ ధర్నా చేపడుతాం : సీజేపీ

(మొదటిపేజీ తరువాయి)

ప్రయత్నించినందువల్లే ఈ దాడి జరిగిందని ఆయన ఆరోపించారు. బీజేపీ పాలనలో విద్య నిర్లక్ష్యానికి గురైందని, మంత్రి కుక్కకు ఉన్న వసతులు కూడా విద్యార్థులకు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "48 గంటల్లోగా ఆ గూండాలను అరెస్టు చేసి, పాఠశాల మరమ్మతు పనులు ప్రారంభించకపోతే, తాను జైపూర్‌కు వెళ్లి, మరమ్మతు పనులు మొదలయ్యే వరకు ఆ పాఠశాల వద్దే నిరసనకు కూర్చుంటాను" అని డిప్కే అన్నారు.

## 'వికసిత్ భారత్' సరే.. '
# ఉద్యోగ భారత్' ఎక్కడ?

(మొదటిపేజీ తరువాయి)

ప్రత్యేక నైపుణ్య ఉద్యోగాల్లో ఉండగా, 50.3 శాతం మంది సెమీ-స్కిల్డ్ ఉద్యోగాల్లో ఉన్నారు. అంటే.. ఉన్నత విద్య పూర్తిచేసిన యువతలో చాలా మంది తాము చదివిన స్థాయికి తగ్గ నైపుణ్యాన్ని ఉపయోగించుకునే ఉద్యోగాల్లోకి వెళ్లలేకపోతోందన్నమాట.

**బీఏ, బీకాం, బీఎస్సీ.. ఆ తర్వాత?**

భారత్‌లో ఉన్నత విద్యలో సాధారణ డిగ్రీ కోర్సుల వాటా భారీగా ఉంది. సుమారు 3.4 కోట్ల మంది అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థుల్లో 1.13 కోట్ల మంది ఒక్క బీఏలోనే చదువుతున్నారు. బీఏ, బీఎస్సీ, బీకాం కలిపి 2 కోట్ల మందికి పైగా విద్యార్థులు ఉన్నారు. ఈ కోర్సుల్లో అనేక వాటికి ఉద్యోగ మార్కెట్‌తో బలమైన అనుసంధానం లేదని నిటి ఆయోగ్ పేర్కొంది. ముఖ్యంగా సాధారణ బీఏ, బీఎస్సీ, బీకాం డిగ్రీలు నేరుగా ఉద్యోగాల్లోకి తీసుకెళ్లే మార్గాన్ని స్పష్టంగా చూపడం లేదని నివేదిక విశ్లేషించింది. ఉద్యోగానికి వెళ్లిన తర్వాత డిజిటల్ స్కిల్స్ వంటి అదనపు నైపుణ్యాలు కూడా అవసరమవుతున్నాయని వివరించింది. అయితే ఇక్కడ అసలు ప్రశ్న విద్యార్థులపై వేయాల్సింది కాదని విద్యావేత్తలు అంటున్నారు. ఒక విద్యార్థి మూడు, నాలుగు సంవత్సరాలు కాలేజీలో చదివిన తర్వాత కూడా ఉద్యోగానికి అవసరమైన ప్రాథమిక నైపుణ్యాలను బయట నుంచి నేర్చుకోవాల్సి వస్తే.. విద్యా వ్యవస్థ ఏం చేస్తున్నది? అని వారు ప్రశ్నిస్తున్నారు.

**ఆశించిన ఫలితాలు లేవు**

మోడీ ప్రభుత్వం 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చుతామని చెప్తోంది. కానీ ఆ లక్ష్యానికి పునాది అయిన యువత విద్య, నైపుణ్యాలు, ఉపాధి మధ్య సంబంధం ఇప్పటికీ బలహీనంగానే ఉందని ప్రభుత్వ విధాన సంస్థే చెప్తోంది. నిటి ఆయోగ్ నివేదిక ప్రకారం... 2014-15 నుంచి 7.67 కోట్ల మందికి పైగా నైపుణ్య శిక్షణ అందించారు. 2025-26 కేంద్ర బడ్జెట్‌లో వివిధ మంత్రిత్వ శాఖల ద్వారా నైపుణ్యాభివృద్ధికి రూ.34,000 కోట్ల కేటాయింపులు జరిగాయి. అయినప్పటికీ ఫలితాలు ఆశించినంతగా లేవని నివేదిక పేర్కొంది.

**ప్రాక్టికల్ అనుభవం కరువు**

యువత ఎదుర్కొంటున్న సమస్యల్లో ప్రాక్టికల్ అనుభవం, పరిశ్రమల పరిచయం ప్రధానమైనవిగా నివేదిక గుర్తించింది. డిగ్రీ సమయంలో ఆచరణాత్మక అనుభవం, ఇండస్ట్రీ ఎక్స్‌పోజర్ కొరవడటం విద్యార్థులను ఉద్యోగ మార్కెట్‌కు సిద్ధం కాకుండా చేస్తోంది. ఇంటర్న్‌షిప్‌లు, అప్రెంటిస్‌షిప్‌లు ఈ లోటును భర్తీ చేయగలవని నిటి ఆయోగ్ వివరిస్తోంది. అయితే అవి కేవలం పేరుకే కాకుండా వాస్తవ పని, శిక్షణ, అనుభవాన్ని అందించేలా ఉండాలని కూడా హెచ్చరిస్తోంది.

**ప్రభుత్వ ఉద్యోగాల వైపు ఎందుకు పరుగులు?**

విద్యకు తగ్గ ప్రయివేటు ఉద్యోగ మార్గాలు స్పష్టంగా కనిపించకపోవడం, ఉద్యోగ భద్రతపై ఆందోళన, ప్రభుత్వ ఉద్యోగాలపై నమ్మకం.. ఇవన్నీ కలిపి యువతను ప్రభుత్వ నియామకాల వైపు వెళ్లేలా చేస్తున్నాయి. నిటి ఆయోగ్ నివేదికలో ప్రస్తావించిన గణాంకాల ప్రకారం... నవంబర్ 2024 నుంచి జులై 2025 మధ్య కేవలం 55 వేల ప్రభుత్వ పోస్టులకు 1.86 కోట్ల దరఖాస్తులు వచ్చాయి. అయితే ఇది కేవలం పోటీ పరీక్షలపై యువతకు ఉన్న మోజు కాదనీ, చదువు పూర్తయిన తర్వాత స్థిరమైన, గౌరవప్రదమైన జీవనోపాధి కోసం యువత ఎదుర్కొంటున్న అస్థిరతకు ఇది అద్దం పడుతోందని విశ్లేషకులు చెప్తున్నారు.

**నినాదాల కంటే ఫలితాలే ముఖ్యం**

నిటి ఆయోగ్ ఇప్పుడు పలు సంస్కరణలను సూచిస్తోంది. ఇందులో పాఠశాల స్థాయి నుంచే ఉద్యోగ, వ్యాపార నైపుణ్యాలను పెంచడం, విద్యను పరిశ్రమతో అనుసంధానించడం, అప్రెంటిస్‌షిప్‌లను విస్తరించడం, నైపుణ్య ఆధారిత నియామకాలను ప్రోత్సహించడం, శిక్షణ ఫలితాలను ఉద్యోగాలు--వేతనాల ఆధారంగా కొలవడం వంటి అంశాలు ఉన్నాయి. ఇవి అమలైతేనే మోడీ సర్కారు చెప్పే 'వికసిత్ భారత్' నినాదానికి అర్థం ఉంటుందనీ, లేకపోతే దేశంలోని కోట్లాది మంది యువత చేతిలో డిగ్రీలు.. ఉద్యోగం కోసం అంతులేని నిరీక్షణ మాత్రమే మిగిలే ప్రమాదం ఉందని మేధావులు హెచ్చరిస్తున్నారు. యువతకు కావాల్సింది మరో నినాదం కాదనీ, చదువుకు తగ్గ నైపుణ్యం, నైపుణ్యానికి తగ్గ ఉద్యోగం, ఉద్యోగానికి తగ్గ గౌరవప్రదమైన వేతనమని సూచిస్తున్నారు.

**బాధ్యత ఎవరిది?**

గత దశాబ్ద కాలంగా కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి రంగాల్లో అనేక పథకాలు, విధానాలు ప్రకటించింది. 'స్కిల్ ఇండియా', 'మేకిన్ ఇండియా', 'స్టార్టప్ ఇండియా', 'వికసిత్ భారత్' వంటి భారీ నినాదాలనే వినిపిస్తోంది. కానీ డిగ్రీ పూర్తిచేసిన యువతకు మాత్రం తమ చదువుకు తగ్గ ఉద్యోగం మాత్రం దొరకడం లేదు. "యువతను కేవలం పరీక్షలు రాసే అభ్యర్థులుగా, ప్రభుత్వ ఉద్యోగాల కోసం క్యూలో నిలబడే నిరుద్యోగులుగా చూడటం సమస్యకు పరిష్కారం కాదు. విద్యార్థి చదువుతున్నప్పుడే పరిశ్రమలతో అనుసంధానం, ప్రాక్టికల్ ట్రైనింగ్, ఇంటర్న్‌షిప్, అప్రెంటిస్‌షిప్, కెరీర్ గైడెన్స్, డిజిటల్ నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ అందుబాటులో ఉండాలి" అని నిపుణులు సూచిస్తున్నారు.

# కంప్లైంట్ ఇస్తే తీసుకోరా...

(మొదటిపేజీ తరువాయి)

స్ట్రీట్ పోలీస్‌స్టేషన్ ఎదుట బాధితుడితో కలిసి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ధర్నా చేపట్టారు. అంతకుముందు పెల్లెట్ గాయాలైన సాహిల్ లోచవ్‌తో కలిసి రాహుల్ గాంధీ మందిర్ మార్గ్ పోలీస్‌స్టేషన్ వెళ్లారు. అక్కడ వారి ఫిర్యాదు స్వీకరించేందుకు పోలీసులు నిరాకరించడంతో పార్లమెంట్ స్ట్రీట్ ఎదుట ఉన్న పోలీసు స్టేషన్‌కు వెళ్లారు. అక్కడ కూడా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు నిరాకరించడంతో వారు అక్కడే బైఠాయించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలనీ, విద్యార్థులపై పెల్లెట్ గన్స్ వాడకంపై సమాధానం చెప్పాలని ప్లకార్డులు పట్టుకుని నినాదాలు హోరెత్తించారు. పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌లోని డీసీపీ కార్యాలయంలో దాదాపు ఏడున్నర గంటల పాటు ధర్నా చేపట్టడంతో పోలీసులు దిగొచ్చి ఎఫ్ఐఆర్ నమోదుకు అంగీకరించారు. పెల్లెట్ గన్ బాధితుడు సాహిల్ ఫిర్యాదు అనంతరం ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పెల్లెట్ గన్ గాయాలకు సాక్ష్యాలుగా ఆయన నుంచి మెడికల్ రిపోర్టులు, ఇతర డాక్యుమెంట్లను తీసుకున్నారు. అలాగే అప్పటికే ఆయన శరీరం నుంచి తొలగించిన పెల్లెట్లను మీడియాకు చూపించారు.

**బాధితుడి ఫిర్యాదు ఆధారంగా ?**
**ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి**

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ జులై 20న శాంతియుత ప్రదర్శన చేపడుతున్న విద్యార్థులపై పెల్లెట్ గన్‌లతో దాడి చేయడంతో సాహిల్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడని అన్నారు. సాహిల్ లోచవ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పెల్లెట్ గన్స్ వాడకం పట్ల హోంశాఖ మంత్రి అమిత్ షా కానీ, ప్రధాని మోడీ కానీ ఎటువంటి ప్రకటన చేయలేదన్నారు. "సాహిల్ శరీరంలో 200కు పైగా పెల్లెట్లు (చిన్న లోహపు గుళికలు) ఉన్నాయని, అందులో ఆయన కంటిలో మూడు పెల్లెట్లు ఉన్నాయని ఎయిమ్స్ నివేదిక పేర్కొంది. ఈ ఘటనలో సాహిల్ కంటికి పెల్లెట్ తగిలి తీవ్ర గాయమైంది. ఆయన తన కంటి చూపును కోల్పోయాడు. అలాగే ఒక కంటితో ఆయనకి ఏమీ కనిపించడం లేదు. ఆయన గుండె దగ్గర కూడా పెల్లెట్లు ఉన్నాయి. వాటిని తొలగించడం సాధ్యం కాదు" అని అన్నారు. "దేశంలోని పిల్లలపై పెల్లెట్ గన్‌లను ప్రయోగించాలని అమిత్ షా ఆదేశించారు. అందువల్లే పెల్లెట్ గన్‌లు ప్రయోగించారు. ఇక్కడ ఒక నేరం జరిగింది. కాబట్టి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని మేము డిమాండ్ చేశాం. అయితే, ఎఫ్ఐఆర్ నమోదు చేయవద్దని పైస్థాయి నుంచి ఆదేశాలు ఉన్నాయని ఢిల్లీ పోలీసులు మాకు చెప్పారు. కానీ ఎఫ్ఐఆర్ నమోదయ్యే వరకు మేము ఇక్కడి నుంచి కదలం. ఈ కుటుంబానికి న్యాయం జరగాలని మాత్రమే మేము కోరుకుంటున్నాం" అని అన్నారు. ' 'ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరుతూ సాహిల్, ఆయన తల్లి పదేపదే పోలీసులను సంప్రదించినప్పటికీ, పోలీసులు ఆ విషయాన్ని పట్టించుకోలేదు. దీంతో సాహిల్, ఆయన తల్లితో కలిసి మేం పోలీసు అధికారులను కలిశాం. అలాగే దర్యాప్తు వివరాలను అడిగి తెలుసుకున్నాం. సాహిల్ ఫిర్యాదుపై కనీసం 'దర్యాప్తు నంబర్' కూడా ఇవ్వలేదు. అది లేకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేయడం అసాధ్యం. ఫిర్యాదు, ఎఫ్ఐఆర్‌కు జత చేయాల్సిన సాహిల్ ఎంఎల్‌సి (మెడికో-లీగల్ కేస్) నివేదికను కూడా ఎయిమ్స్‌కు ఇంకా అందించలేదు. ఇది స్పష్టమైన అన్యాయం. అమిత్ షా, ఢిల్లీ పోలీసులు వినండి. ఈ నియంతృత్వ ధోరణిని ఇకపై సహించం. విద్యార్థులకు న్యాయం జరిగేలా చూసేందుకు మేము పూర్తి శక్తితో పోరాడుతూనే ఉంటాం" అని రాహుల్‌గాంధీ అన్నారు. "ఈ ఆందోళనతో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. న్యాయం దిశగా ఇది మొదటి అడుగు. కేసు నమోదైంది. మేము ఉదయం 11:30 గంటలకు ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి వచ్చాం. కానీ సాయంత్రం 6:45 గంటల ప్రాంతంలో నమోదైంది. ఢిల్లీ నడిబొడ్డున ఉన్న పోలీస్ స్టేషన్‌లోనే న్యాయం పొందడానికి ఇంత సమయం పడితే, ఇక గ్రామాలు, చిన్న పట్టణాల్లోని పోలీస్ స్టేషన్లలో పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించాల్సిన విషయం. అమిత్ షా తుది అనుమతి ఇచ్చిన తర్వాతే పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అటువంటి పరిస్థితిలో, ఎఫ్ఐఆర్ నమోదును ఎవరు అడ్డుకున్నారో మీరు అర్థం చేసుకోవచ్చు. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయాలనుకున్నారు. కానీ 'పై' స్థాయి నుంచి న్యాయ ప్రక్రియకు అడ్డుకట్ట వేయబడింది" అని రాహుల్ గాంధీ విమర్శించారు.

# సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన రద్దు

అమెరికా పర్యటనకు రాష్ట్రం కేంద్ర అనుమతిని కోరింది. తొలుత యూకే పర్యటనకు మాత్రమే అనుమతి లభించింది. అధికారిక ప్రతినిధి బృందం యూకేకు చేరుకున్న తర్వాత అమెరికా పర్యటనకు అనుమతి ఇవ్వడం లేదని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపింది. తెలంగాణ అభివృద్ధి, విద్యా రంగ పురోగతికి, వికసిత్ భారత్ నిర్మాణానికి తోడ్పడే ఈ పర్యటనకు "రాజకీయ కారణాలతో అనుమతి నిరాకరించడం" పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర విస్మయం వ్యక్తం చేశారు. అయినప్పటికీ కేంద్ర నిర్ణయాన్ని గౌరవిస్తూ లండన్ నుంచి హైదరాబాద్‌కు తిరిగి రావాలనీ, బోస్టన్, అమెరికా పర్యటనకు వెళ్లకూడదని నిర్ణయించుకున్నారు.

**ప్రఖ్యాత విద్యాసంస్థలను హైదరాబాద్‌కు తేవడమే లక్ష్యం**

కేంద్ర నిర్ణయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. "ఈ పర్యటన ఉద్దేశం ఒక్కటే. కేంద్రం తెచ్చిన నూతన విద్యా విధానంలో భాగంగా ప్రపంచంలోని ప్రఖ్యాత విద్యా సంస్థలను భారత్‌కు, తెలంగాణకు, హైదరాబాద్‌కు తేవడం. అత్యుత్తమ ఐవీ లీగ్ విశ్వవిద్యాలయాలను, ప్రపంచంలోని అగ్రశ్రేణి విద్యాసంస్థల నుంచి విద్య, నైపుణ్యాలు, శిక్షణ పొందాలన్న యువత ఆకాంక్షలకు ఇవి సమాధానంగా నిలిచేవి" అని అని రేవంత్‌రెడ్డి వివరించారు. వివిధ విశ్వవిద్యాలయాలతో ఇప్పటికే సంప్రదింపులు జరిపిన నేపథ్యంలో అమెరికా పర్యటనకు సంబంధించిన కార్యక్రమాలను అధికారుల బృందం కొనసాగించాలనీ, ఆయా విశ్వవిద్యాలయాలతో అవసరమైన అన్ని అవగాహన ఒప్పందాలు (ఎంవోయూ), భాగస్వామ్య ఒప్పందాలను పూర్తి చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. 'హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దుతాం. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి హెచ్‌సీయూ, జేఎన్టీయూ తదితర విశ్వవిద్యాలయాల ఏర్పాటు హైదరాబాద్‌ను అత్యుత్తమ మానవ వనరుల కేంద్రంగా మార్చింది. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రపంచానికి నాయకత్వం వహించగలమని నిరూపించింది. అక్కడి నుంచి ప్రపంచంలోని గొప్ప టెక్ నాయకుల్లో కొందరు రూపుదిద్దుకున్నారు.

ఐఐటీ, ఐఎస్‌బీ, ఐఐఐటీ, నల్సార్ వంటి సంస్థల ఏర్పాటుతో హైదరాబాద్ అగ్రశ్రేణి కార్పొరేషన్లు, వాటి గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లను ఆకర్షించగలిగింది. ఇప్పుడు ప్రపంచంలోని ప్రఖ్యాత విద్య, నైపుణ్య సంస్థలకు హైదరాబాద్‌ను కేంద్రంగా మార్చి, 21వ శతాబ్దపు ప్రగతి ప్రయాణానికి శక్తినిస్తాం'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. షెడ్యూల్ ప్రకారం యూకేలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, లండన్ బిజినెస్ స్కూల్, యూనివర్సిటీ ఆఫ్ లండన్ తదితర సంస్థలను సందర్శించి, వాటి ప్రతినిధులతో సమావేశాలు కొనసాగిస్తారు. యూకేఈలోని ప్రముఖ క్రీడా సంస్థలు, నైపుణ్యాభివృద్ధి రంగ నాయకులతో సమావేశమై, తెలంగాణతో భాగస్వామ్యాలను అధికారికంగా ఖరారు చేసేందుకు ఈ పర్యటనలో ప్రయత్నిస్తారు. "హైదరాబాద్ ను ప్రపంచంలోని అగ్రశ్రేణి నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దాలన్నది నా సంకల్పం, ప్రయత్నం. ఒక సాధారణ భారతీయుడు హైదరాబాద్‌లోనే హార్వర్డ్, ఆక్స్‌ఫర్డ్ లేదా ఎంఐటీ, ఎల్‌బీఎస్, ఎల్ఎస్ వంటి ప్రపంచ స్థాయి సంస్థల నుంచి విద్య, సర్టిఫికేషన్ పొందగలగాలి. ఎందుకంటే చాలామంది నాయకులు వారి పిల్లలను విదేశాలకు పంపాలని కోరుకుంటున్నారు. కానీ నేను ప్రపంచంలోని అత్యుత్తమ విద్యా సంస్థలను భారత్‌కు తేవాలని భావిస్తున్నా" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావుతోపాటు ఇతర అధికారులు, ప్రతినిధులు. తెలంగాణకు సంబంధించిన పలు అంశాలు, పాలన, విద్య, ప్రజా విధానాలపై చర్చలు జరిపారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీకి భారతదేశంతోనూ ప్రత్యేక అనుబంధం ఉంది. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఆక్స్‌ఫర్డ్‌లో విద్యాభ్యాసం చేశారు.

**నిర్దిష్ట నిబంధనలు పాటించనందుకే..: రణధీర్ జైస్వాల్**

ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి అమెరికా పర్యటన రద్దు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. సీఎం అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడంపై విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణధీర్? జైస్వాల్? స్పందించారు. విదేశీ పర్యటన సీఎం పదవి ఉద్దేశానికి తగినట్టుగా ఉండాలని అన్నారు. అయితే ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి అమెరికా పర్యటన అంశంలో ఈ నిర్దిష్ట నిబంధనలు పాటించలేదని తెలిపారు. అందుకే సీఎం అమెరికా పర్యటనకు అనుమతి రాలేదని వివరణ ఇచ్చారు.

**ఆక్స్‌ఫర్డ్ వర్సిటీని సందర్శించిన రేవంత్‌రెడ్డి**

ప్రపంచంలోనే అత్యంత పురాతన, ప్రతిష్ఠాత్మక ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీని ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి శుక్రవారం సందర్శించారు. దాదాపు 900 ఏండ్ల చరిత్ర కలిగిన ఈ విశ్వవిద్యాలయంలో సీఎం ప్రతినిధి బృందంతో కలిసి పర్యటించారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ పరిధిలోని బ్లావాట్‌నిక్ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌ను కూడా ముఖ్యమంత్రి సందర్శించారు. ఆక్స్‌ఫర్డ్ అనుబంధ విద్యాసంస్థల్లోని నూతన సంస్థల్లో ఇది ఒకటి. ఈ సందర్భంగా ప్రొఫెసర్ మాయా ట్యూడర్, ప్రొఫెసర్ ఫైసల్ దేవ్జీ తెలంగాణ ప్రతినిధి బృందాన్ని క్యాంపస్‌లో కలిశారు.

## సంపాదకీయం

# వందేమాతరం తీవ్ర దుమారం

భారత జాతీయ గేయం వందేమాతరం చుట్టూ మరోసారి తీవ్ర దుమారం రేపుతోంది న్యూఢిల్లీలో నాలుగు గంటలపాటు సుదీర్ఘంగా సాగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో, భవిష్యత్‌లో పార్టీ అధికారిక కార్యక్రమాల్లో వందేమాతరం గేయం మొదటి రెండు చరణాలను మాత్రమే పాడాలని కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ నిర్ణయం వెలువడిన వెంటనే బీజేపీ కాంగ్రెస్‌ను లక్ష్యంగా పదునైన విమర్శలతో దాడి చేసింది. ఈ వివాదంపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తమిళనాడులోని చెంగల్పట్టులో 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం సందర్భంగా స్పందిస్తూ, కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం దేశ ప్రయోజనాలను, జాతీయ భావాలను తాకట్టు పెడుతోందని తీవ్రంగా ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నిర్ణయం కేవలం రాజకీయ స్వార్థంతో కూడుకున్నదని, ఇది దేశ విభజనకు పునాది వేసిన నాటి విధానాలే కారణమని ఆయన ఆరోపించారు. మరోవైపు బీజేపీప జాతీయ అధ్యక్షుడు నితీన్ నబీన్ కాంగ్రెస్‌ను ఏకంగా కొత్త ముస్లిం లీగ్‌తో పోల్చారు.పార్లమెంట్ చేసిన చట్టాన్ని ధిక్కరిస్తూ కాంగ్రెస్ తన పాత విధానాలనే అమలు చేయాలని చూడటం విచారకరమని విమర్శించారు. దేశం గతంలో ఒకసారి వందేమాతరాన్ని రెండు భాగాలుగా విభజించే తప్పును అంగీకరించి తీవ్ర పరిణామాలను ఎదుర్కొంది. ఇప్పుడు రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ మళ్లీ అదే విధమైన రాజకీయాలను ముందుకు తీసుకెళ్తోంది. వందేమాతరాన్ని రచించిన బంకిం చంద్ర ఛటర్జీని, స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులను కాంగ్రెస్ అవమానిస్తోంది." అని అమిత్‌షా అన్నారు. రాజ్యసభ సభ్యుడు, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సోషల్ మీడియా వేదికగా సుదీర్ఘమైన పోస్టు పెట్టారు. " దేశం కోసం తమ సర్వస్వాన్ని త్యాగం చేసిన వేలాది మంది అమరవీరులు ఈ వందేమాతర గేయాన్ని తమ శ్వాసగా మార్చుకొని పోరాడారు. అటువంటి పవిత్ర గేయాన్ని అవమానించడాన్ని కాంగ్రెస్ ఇప్పుడు తన అధికారిక పాలసీగా మార్చుకుంది" అని నబీన్ విమర్శించారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అధికారికంగా తీసుకున్న ఈ నిర్ణయం ద్వారా దేశ ఆత్మగౌరవాన్ని ఓటు బ్యాంకు రాజకీయాల వద్ద తాకట్టు పెట్టారని, అందుకే నేటి కాంగ్రెస్ సరికొత్త ముస్లిం లీగ్‌గా అవతరించినట్టు కామెంట్ చేశారు. ఈ వివాదం ఆగస్టు 15 వేడుకల సందర్భంగా మొదలైంది. కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో వందేమాతరం పూర్తి గేయాన్ని ఆలపించారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఆ సమయంలో ఎంపీ సోనియా గాంధీ వందేమాతరం పూర్తి గేయాన్ని పాడకుండా నిలిపివేయడానికి ప్రయత్నించారని బీజేపీ ఆరోపించింది. అయితే కాంగ్రెస్ ఈ ఆరోపణలను ఖండించింది. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూర్చోవడానికి కుర్చీ వేయమని మాత్రమే సోనియా గాంధీ అడిగారని వివరణ ఇచ్చింది. అప్పటి నుంచి ఇరు పార్టీల మధ్య వందేమాతరం ఆలపించడంపై ఆరోపణలు, ప్రత్యారోపణలు సాగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం వివాదానికి మూలాలు దాదాపు 9 దశాబ్దాల క్రితం నాటి కాంగ్రెస్ తీర్మానం. కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ తాము కొత్తగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదని 1937 నాటి కాంగ్రెస్ చారిత్రక కమిటీ సిఫార్సులనే అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. వందేమాతరం గేయాన్ని బంకిం చంద్ర చటోపాధ్యాయ 1875లో సంస్కృతం, బెంగాలీ భాషల్లో రాశారు. ఇది మొదట 1875 నవంబర్ 7న బంగదర్శన్ అనే సాహిత్య పత్రికలో ప్రచురితమైంది. ఆ తర్వాత 1881లో ఆయన రాసిన ఆనందమఠ్ నవలలో చేర్చారు. ఈ నవల బెంగాల్ ప్రాంతం బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటు బ్యాక్‌గ్రౌండ్‌లో సాగుతుంది. 1905 నాటి స్వదేశీ ఉద్యమంలో వందేమాతరం భారతీయుల ప్రధాన సమరనాదంగా మారింది. అయితే 1937 అక్టోబర్‌లో జవహర్‌లాల్ నెహ్రూ, సుభాష చంద్రబోస్‌కు రాసిన లేఖలో వందేమాతరం నవల ముస్లింలలో కొన్ని ఆందోళలను కలిగిస్తోందని పేర్కొన్నారు. అదే సమయంలో ఈ అభ్యంతరాలు అధిక శాతం మతోన్మాదులు సృష్టించినవని కూడా నెహ్రూ అభిప్రాయపడ్డారు. ఈ వివాదంపై రవీంద్రనాథ్ ఠాగూర్ అభిప్రాయాన్ని కోరారు. ఠాగూర్ ఈ గేయంలోని మొదటి రెండు చరణాలను, మిగిలిన చరణల నుంచి వేరు చేసి చూడాలని సూచించారు. ఠాగూర్ ఇచ్చిన ఈ సలహాతో 1937 అక్టోబర్‌లో మహాత్మా గాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, వల్లభాయ్ పటేల్, అబుల్ కలాం ఆజాద్ వంటి ప్రముఖులతో కూడిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఒక కీలక తీర్మానం చేసింది. జాతీయ సభలలో వందేమాతరాన్ని ఆలపించేటప్పుడు కేవలం మొదటి రెండు చరణాలను మాత్రమే ఆలపించాలని ఆ తీర్మానంలో సిఫార్సు చేశారు. గాంధీ కూడా 1939 జులై నాటి హరిజన్ పత్రికలో వ్యాసం రాస్తూ... స్వదేశీ ఉద్యమంలో వందేమాతరం హిందూ- ముస్లింలను ఏకం చేసిన గొప్ప సమరనాదం అని పేర్కొన్నారు. కానీ, దీనిని బలవంతంగా రుద్దడాన్ని ఆయన వ్యతిరేకించారు. ఎవరైనా అభ్యంతం చెబితే సదస్సుల్లో పాడటం నిలిపివేయవచ్చని, వివాదాలకు తావు ఇవ్వకూడదని అభిప్రాయపడ్డారు. వందేమాతరం పూర్తి గేయం మొత్తం ఆరు చరణాలు ఉన్నాయి. జాతీయ గేయంగా అధికారిక హోదా పొందిన కేవలం మొదటి రెండు చరణాలు మాత్రమే. ఇందులో దేశ ప్రకృతి అందాలు, నదీ జలాలు, పచ్చనని పంట పొలాలు, ఫలసాయాన్ని వర్ణిస్తూ మాతృభూమికి ప్రణామాలు అర్పిస్తారు. దీనిపై ఎవరికి ఎలాంటి అభ్యంతరాలు లేవు. కానీ 3,4, 5, 6 చరణాల చుట్టూ వివాదాలు నడుస్తున్నాయి. మూడో చరణంలో మాతృభూమి రక్షణ కోసం కోట్ల కొద్ది చేతులు కత్తులు పట్టుకొని సిద్ధంగా ఉన్నాయని యుద్ధ సంకేతాలు ఇస్తుంది. నాల్గో ఐదో చరణాలు మాతృభూమిని దుర్గాదేవి, లక్ష్మీదేవి, సరస్వతీ దేవీ హిందూ దేవతలతో పోల్చి పూజిస్తారు. ముస్లిం అభిప్రాయం ప్రకారం ఇస్లాంలో కేవలం అల్లా తప్ప మరెవరినీ పూజించకూడదు. మాతృభూమిని దేవతగా ఆరాధించడం ఇస్లాం సిద్ధాంతాలకు విరుద్ధమని వారి వాదన. ఈ వివాదం ఈనాటిది కాదు. గత ఏడాది డిసెంబర్‌లో వందేమాతరం 150 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా పార్లమెంటులో చర్చ జరిగింది. లోక్‌సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ... నెహ్రూ ముస్లీం లీగ్ ఒత్తిడికి తలొగ్గి వందేమాతరాన్ని కుదించారని ఆరోపించారు 1937లో జిన్నా అభ్యంతరం చెప్పినప్పుడు నెహ్రూ దీనిపై వెనక్కి తగ్గారని మోదీ విమర్శించారు. దీనికి కౌంటర్‌గా ప్రియాంకా మాట్లాడుతూ.. నెహ్రూ రాసిన లేఖలోని పూర్తి భాగాలను ప్రస్తావించారు. ముస్లిం లీగ్ చేస్తున్న ఆందోళనలు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమేనని నాడే చెప్పారని గుర్తు చేశారు. అదే సమయంలో వందేమాతరాన్ని బలవంతంగా రుద్దడం మంచిది కాదని విపక్షాలు అభిప్రాయపడ్డాయి. వందేమాతరాన్ని అవమానించం లేదా దాని ఆలాపనను అడ్డుకోవడాన్ని పార్లమెంట్ నేరంగా పరిగణిస్తూ చట్టాన్ని తెచ్చింది. అనంతరం కేంద్రప్రభుత్వం జాతీయ గేయానికి సంబంధించి తొలిసారిగా అధికారిక ప్రోటోకాల్‌ను విడుదల చేసింది. దీని ప్రకారం ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో వందేమాతరం గేయంలోని మొత్తం ఆరు చరణాలను ఆలపించడాన్ని తప్పనిసరి చేసింది. కేంద్రం తెచ్చిన కొత్త రూల్స్ ప్రకారం అధికారిక కార్యక్రమాల్లో ఆరు చరణాలు పాడాల్సి ఉండగా, కాంగ్రెస్ తన సొంత పార్టీ వేడుకల్లో మాత్రం మొదటి రెండు చరణాలకే పరిమితం కావాలని నిర్ణయించుకుంది. ఈ వివాదం భవిష్యత్‌లో మరింత తీవ్ర రూపం దాల్చే అవకాశం కనిపిస్తోంది

## అంజీర్ సాగుతో ఆరోగ్యం..

# రైతులకు ఆదాయం..

- డా. ముచ్చుకోట సురేష్ బాబు...!
- తక్కువ నీటితో అధిక విలువైన పంటగా అంజీర్ సాగు...
- కరువు ప్రాంత రైతులకు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గం..







**అనంతపురం టౌన్ - సూర్య వాస్తవం :** వర్షాభావం, భూగర్భ జలాల తగ్గుదల నేపథ్యంలో తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని డా. ముచ్చుకోట సురేష్ బాబు సూచిం చారు. ఈ నేపథ్యంలో అనంతపురం ప్రాంత వాతా వరణ పరిస్థితులకు అంజీర్ సాగు అనుకూలంగా ఉండే అవకాశం ఉందన్నారు. గుత్తి మండలం వన్నెదొడ్డి ప్రాంతంలో దయానా రకం అంజీర్‌ను శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన అంటుకట్టిన మొక్కలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ఈ పంటను మరింత విస్తరించవచ్చన్నారు. అంజీర్ పండ్లలో పీచు, కాల్షియం, పొటాషియం, ఇనుము, మెగ్నీషియం వంటి పోషకాలు లభిస్తాయని, పీచు జీర్ణక్రియకు ఉపయోగపడుతుందని వివరించారు. ఎండిన అంజీర్‌లో సహజ చక్కెరలు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున పరిమితంగా తీసుకోవడం మంచిదన్నారు. దయానా రకం అంజీర్ పెద్ద పరిమాణంలో పసుపు-ఆకుపచ్చ రంగు పండ్లను, తియ్యటి గుజ్జును ఇస్తుందని పేర్కొన్నారు. అనుకూల పరిస్థితుల్లో నాణ్యమైన మొక్కలు సుమారు 10--12 నెలల్లో కాపు ప్రారంభించే అవకాశం ఉంద న్నారు. రోజుకు 6--8 గంటల సూర్యకాంతి, మంచి డ్రైనేజీ ఉన్న నేల, శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు అవసరమని తెలిపారు. డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్, సేంద్రియ ఎరువుల వినియోగంతో నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచుకోవ చ్చన్నారు. తాజా పండ్లతో పాటు ఎండిన అంజీర్‌కు కూడా మార్కెట్ ఉండటం రైతులకు అదనపు ప్రయోజనమని చెప్పారు. నాణ్యమైన మొక్కలు, శాస్త్రీయ సాగు, మార్కెటింగ్ సదుపాయాలు అందు బాటులోకి వస్తే అంజీర్ సాగు అనంతపురం రైతులకు ప్రత్యా మ్నాయ ఆదాయ వనరుగా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు.

## కర్నూలు జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్‌కు

# ఏకగ్రీవంగా నూతన కార్యవర్గం...!

- అధ్యక్షుడిగా వి. గిరికుమార్ రెడ్డి.. కార్యదర్శిగా ఎం. వెంకట రాజు ఎన్నిక.
- ఎన్నికల అధికారిగా ఆర్.ఎన్. దివాకర్ రావు...!
- రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వెల్లడి



**కర్నూలు కలెక్టరేట్ - సూర్య వాస్తవం :** కర్నూలు జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (ఏపీఆర్ఎస్ఏ) జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. ఏపీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు, ప్రస్తుత కార్యవర్గం ఎన్నికల కాల పరిమితి పూర్తికావడంతో ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈ ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికల్లో పోటీ లేకుండా పలువురు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా ఎమ్మిగనూరు డిప్యూటీ తహసీల్దార్ వి. గిరికుమార్ రెడ్డి ఎన్నికయ్యారు. అసోసియేట్ అధ్యక్షుడిగా కర్నూలు అర్బన్ తహసీల్దార్ డి. రవికుమార్ ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా గూడూరు డిప్యూటీ తహసీల్దార్ ఎం. లోకేశ్వర రెడ్డి, కర్నూలు డీఎస్ఓ కార్యాలయ డిప్యూటీ తహసీల్దార్ కె. శివమ్మ, హొళగుంద డిప్యూటీ తహసీల్దార్ డి. నిజాముద్దీన్, చిప్పగిరి డిప్యూటీ తహసీల్దార్ కె. సాయి వీనిత యాదవ్ ఎన్నిక య్యారు.కార్యదర్శిగా కర్నూలు ఎన్‌హెచ్ అమరావతి డిప్యూటీ తహసీల్దార్ ఎం. వెంకట రాజు, ఆర్గనైజేషన్ సెక్రటరీగా కర్నూలు కలెక్టరేట్ సీనియర్ అసిస్టెంట్ సి. జగదీశ్వరరావు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా కలెక్టరేట్ సీనియర్ అసిస్టెంట్ ఆర్. దినోజ్ కుమార్ రాజశేఖరాన్ ఎన్నికయ్యారు.జాయింట్ సెక్రటరీలుగా ఆదోని ఎంఎల్ఎస్ పాయింట్ డిప్యూటీ తహసీల్దార్ బి. భీమేష్, కల్లూరు ఓఎస్ ఎస్. నూర్ అహమ్మద్, పత్తికొండ ఎన్నికల విభాగం సీనియర్ అసిస్టెంట్ వి. వీరేష్, కర్నూలు డీఎస్ఓ కార్యాలయ డిప్యూటీ తహసీల్దార్ బి.ఎల్. కృష్ణవేణి ఎన్నికయ్యారు. ట్రెజరర్‌గా కర్నూలు ఆర్డీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎం.వి. సునీల్ కుమార్ ఎన్నికయ్యారు.ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా మద్దికేర ఎంఆర్ఐ టి. రాందాసు, నందవరం డిప్యూటీ తహసీల్దార్ కె. శేషిశేఖర్ రావు, కర్నూలు ఎస్‌డీసీ--హెచ్ఎన్ఎస్ఎస్ యూనిట్--1 డిప్యూటీ తహసీల్దార్ కె. రఘునాథ్, కర్నూలు ఆర్డీవో కార్యాలయ డీఏఓ ఐ. వేణుగోపరావు ఎన్నికయ్యారు.ఈ ఎన్నికల ప్రక్రియను ఎన్నికల అధికారి, అనంతపురం రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.ఎన్. దివాకర్ రావు నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి అనంతపురం 14వ బెటాలియన్ అధ్యక్షులు తలారి పెద్దయ్య పలువురు రెవెన్యూ ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

## డ్రైవింగ్ చేస్తున్న బాలుడికి రూ.5185లు ఫైన్

### - ఎస్ఐ సురేష్



**గుత్తి - సూర్య వాస్తవం :** గుత్తి అనంతపురం జిల్లా ఎస్పీ జగ దీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గుం తకల్ డిఎస్పి శ్రీనివాసులు మరియు గుత్తి సిఐ రామారావు ఆధ్వర్యంలో ఎస్ఐ సురేష్ వాహనాల తనిఖీల్లో భాగంగా ప్రత్యేకంగా మైనర్ డ్రైవింగ్‌ని అరికట్టడానికి తీసుకుంటు న్నటువంటి చర్యల్లో భాగంగా శుక్రవారం గుత్తి టౌన్లోని ఎన్టీఆర్ సర్కిల్లో వాహనా తనిఖీల్లో మైనర్ డ్రైవింగ్ చేస్తున్న ఒక బాలుడిని పట్టుకొని 5185 రూపాయలు ఫైన్ వేయడం జరిగిన ది.తర్వాత సదరు బాలుడు తల్లిదండ్రులను పిలిపించి తల్లిదం డ్రులకు మరియు బాలుడికి కౌన్సి లింగ్ చేసి ఇలా ఇంకొకసారి బైకును నీ కొడుకుకు ఇస్తే చట్టపరమైన కఠి నమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగినది.అదే విధం గా గుత్తి మండల ప్రజలందరికీ తెలి యజేయడమేమనగా మీ పిల్లలకు బైకులు ఇచ్చి ప్రమాదాలకు గురి చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.

## వరలక్ష్మీ వ్రతంతో ఆధ్యాత్మిక శోభ...!

### - భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం నిర్వహించిన మహిళలు



**ఉరవకొండ టౌన్ - సూర్య వాస్తవం :** పట్టణంతోపాటు మండల వ్యాప్తంగా శుక్ర వారం వరలక్ష్మీ వ్రతాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలు ఇళ్లలో అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేసి సంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు, వ్రత కార్యక్రమాలు చేపట్టారు. వరలక్ష్మీదేవికి పూలు, పండ్లు, నైవేద్యాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మహిళలు కుటుంబ సభ్యుల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కోసం అమ్మవారిని ప్రార్థించారు. వ్రతం సందర్భంగా ఇళ్లన్నీ పూజా సామగ్రి, పుష్పాలంకరణలతో కళకళలాడగా, పట్టణం, గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## 25న రాయదుర్గం పర్యటనకు మంత్రి నారా లోకేష్

**- సుజలాన్ 300 మెగావాట్ల ప్లాంట్‌కు శంకుస్థాపన..**

**- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కాలవ, ఎస్పీ జగదీష్**



**కనేకల్ – సూర్య వాస్తవం:** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ నెల 25న రాయదుర్గం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా కనేకల్లు క్రాస్ వద్ద ఏర్పాటు చేయనున్న కార్యక్రమంలో 300 మెగావాట్ల సుజలాన్ కంపెనీ ప్లాంట్‌కు ఆయన శంకుస్థాపన చేయనున్నారు.మంత్రి పర్యటన నేపథ్యంలో ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా ఎస్పీ జగదీష్ శుక్రవారం కనేకల్లు క్రాస్‌లోని సభాస్థలిని సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు. పర్యటన కొనసాగే ప్రాంతాలను పరిశీలించి అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో పలు అంశాలపై చర్చించారు.సభా వేదిక, స్టాల్స్ ఏర్పాటు, పెద్ద సంఖ్యలో తరలివచ్చే ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కాలవ అధికారులను ఆదేశించారు.వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్ నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మంత్రి పర్యటన సందర్భంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఎస్పీ జగదీష్ పోలీసు అధికారులను ఆదేశించారు. పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైన చర్యలను సమన్వయంతో చేపట్టాలని అధికారులు నిర్ణయించారు.

## సురరాగ నాటక కళాసమితి శిక్షణాలయంలో పాల్గొన్న డీఆర్ఓ మలోల



**పామిడి –సూర్య వాస్తవం :** మండల కేంద్రమైన పామిడి పట్టణంలోని ఎద్దులపల్లి రోడ్డులో గల స్వరరాగ నాటక కళా సమితి శిక్షణాలయంలో శుక్రవారం జిల్లా రెవెన్యూశాఖ అధికారి (డిఆర్ఓ) మలోల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత సంస్కృతి, సాంప్రదాయం లోభాగంగా ప్రధానమైన భూమిక ను నిర్వహిస్తున్నది సాంప్రదాయ సంగీత పౌరాణిక రంగస్థలం నాటకాలన్నారు. నేను కూడా ఒక కళాకారుడినే రంగస్థల పౌరాణిక నాటకాల యందు శ్రీకృష్ణసత్యలో కృష్ణుడుగా, పాన్నుసీనులో దుర్యోధనుడుగా, బాలనాగమ్మలో కార్యవర్ధిరాజుగాను నటించానని, ఈ కళల వల్ల శరీరకంగాను, ఆరోగ్యపరంగాను, ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. రాగాలు పాడితే రోగాలు ఉండవు అన్న విషయం సత్యం అన్నారు. ఆ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సంగీతదర్శకులు యం.దేవరాజ్, అలాగే గౌరవ అధ్యక్షుడు, సీనియర్ కళాకారుడు పాత్రికేయుడు అయిన పుంజా కృష్ణారావు ఆహ్వానం మేరకు వరలక్ష్మివ్రతం పండుగ పర్వదినం సందర్భంగా స్వరరాగ నాటక కళా సమితి శిక్షణాలయంలో ఆ సమతి కళాకారులతో గడపడం ఒక భాగ్యముగా భావిస్తున్నాను. ఈ సందర్భంగా డిఆర్ఓ మలోలకు కళాసమితి వారు ఘనంగా సన్మానం చేశారు. అలాగే సీనియర్ కళాకారులు పాత్రికేయుడైన పంజా కృష్ణారావుకు ఘణసన్మానం చేసి సత్కరించారు. కళాకారులతోపాటు ఆయన కూడా పాటలు పద్యాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో మైకేల్ బాబు,ఎం దేవరాజు, పుంజా కృష్ణరావు, నారాయణరెడ్డి, సుబ్రహ్మణ్యం, బ్రహ్మయ్య, చీమల తిరుపాలు, హనుమంతరెడ్డి, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని శవం లభ్యం

**- వివరాలకు గుత్తి పోలీస్ స్టేషన్ను సంప్రదించండి**



**గుత్తి – సూర్య వాస్తవం :** గుత్తి మండలం తొండపాడు గ్రామం సమీపాన తాడిపత్రి–గుత్తి వై పు వచ్చే ఎన్ హెచ్–67 రోడ్డు పై జరి గిన రోడ్డు ప్రమాదంలో గాయపడిఊరు పేరు తెలియని,సుమారు 60–7 0 సంవత్సరాల వయస్సు గల మనిషి 05.08.2026 వ తేదీ రాత్రి సుమారు 07:45 గంటల సమయం లో గుత్తి ప్రభుత్వాసుపత్రి నందు చి కిత్స పొందుతూ 18.08.2026 వతే దీ ఉదయం 09:00 గంటలకు చని పోయినాడు.ఈ విషయమై గుత్తి పో లీస్ స్టేషన్ నందు కేసు నమోదు చే యడమైనది.చనిపోయిన మగ మ నిషి సుమారు 5’.6” అడుగుల పొడ వు వుండి,చామనచాయ రంగులో ఉంటాడు.అనువాలుపట్టుటకు గు ర్తులు: కుడివైపు ఛాతీ క్రింద ఒక న ల్లని పుట్టుమచ్చ ఉండినది.,బొడ్డు కు పైన ఒక నల్లని పుట్టుమచ్చ ఉం డినది,తలలో సుమారు 2 ఇంచుపొ డవు గల నలుపు/తెలుపు వెంట్రుక లు కలవు.సుమారు ½ ఇంచు పొ డవు గల తెల్లటి వెంట్రుకలతో గడ్డం కలదు,దుస్తులు:పసుపురంగు పై న లుపు,తెలుపు అడ్డగీతలు గల ఆఫ్ టీషర్ట్, కాఫీ కలర్, బ్లూ కలర్ చిన్నచి న్న గళ్ళుగల లుంగీ ధరించి వున్నా డు.ఆభరణాలు :ఎలాంటి ఆభరణా లు లేవు.పై ఆనవాలు గల గుర్తు తె లియని మగ వ్యక్తి యొక్క వివరా లు తెలిసిన యెడల గుత్తి పోలీస్ స్టేషన్ సీఐ -- 9346010582కి,ఎస్ ఐ–9346917082కి,ఎస్ఐ–9550 525101కి తెలియజేయవలసినది గా గుత్తి పోలీసు వారి వినతి.

## ఎమ్మెల్సీ దళవాయి రమాదేవికి

# ఘన స్వాగతం పలికిన టీడీపీ శ్రేణులు...!

**- తపోవనం వద్ద ఘన స్వాగతం పలికిన బీసీ నేతలు, వడ్డెర్లు**

**- తపోవనం నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ**



**అనంతపురం ప్రతినిధి – సూర్య వాస్తవం :** నూతనంగా ఎమ్మెల్సీగా ఎంపికైన దళవాయి రమాదేవికి అనంతపురం జిల్లాలో టీడీపీ శ్రేణులు, బీసీ నేతలు, వడ్డెర్లు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి ఆమె బాట్ల సుంకులమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తపోవనం నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ అనంతరం నగరంలోని తపోవనం వద్ద బీసీ నేతలు, వడ్డెర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రమాదేవికి ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి తపోవనం నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. వడ్డెర్లు, బీసీ నేతలు, పార్టీ శ్రేణులు భారీ గజమాలలతో రమాదేవిని సత్కరించారు.

**వడ్డెర్ల సమస్యలపై చట్టసభలో గళం వినిపిస్తా**

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి మాట్లాడుతూ.. బీసీల్లో అట్టడుగు వర్గానికి చెందిన తనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సామాన్య క్లస్టర్ ఇన్‌ఛార్జిగా పనిచేసిన తనకు ఎమ్మెల్సీ పదవి కల్పించడం బీసీల పట్ల టీడీపీ నాయకత్వానికి ఉన్న ప్రేమకు నిదర్శనమన్నారు.వడ్డెర్ల సమస్యలను చట్టసభలో తన వాణి ద్వారా వినిపిస్తానని, తన కులస్థులకు న్యాయం జరిగేలా బాధ్యతగా పనిచేస్తానని రమాదేవి తెలిపారు. పార్టీలో క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేస్తే పదవులు లభిస్తాయని, అందుకు తనకు లభించిన ఎమ్మెల్సీ పదవే ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు.

**బీసీలకు టీడీపీ అండగా నిలిచింది**

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ అనంతపురం ఆడబిడ్డకు ఎమ్మెల్సీ పదవి కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ధన్యవాదాలు తెలిపారు. క్లస్టర్ ఇన్‌ఛార్జితో పాటు పార్టీ ఏ బాధ్యత అప్పగించినా రమాదేవి సమర్థంగా, బాధ్యతగా పనిచేశారని అన్నారు. బీసీల్లోని వడ్డెర్లకు ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్సీ పదవి లభించిందని తెలిపారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు, రూ.38 వేల కోట్ల బడ్జెట్ కేటాయింపులు చేశారని పేర్కొంటూ.. “బీసీలంటే టీడీపీ.. టీడీపీ అంటే బీసీలు” అని అన్నారు.

**బీసీలపై చంద్రబాబుకు ప్రత్యేక అభిమానం**

ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అనంతపురం, బీసీలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ప్రత్యేకమైన అభిమానం ఉందన్నారు. ఒక సామాన్య బీసీ మహిళను పిలిచి ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం ఇందుకు నిదర్శనమన్నారు. బీసీల సంక్షేమం, అభివృద్ధి కోసం టీడీపీ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని అన్నారు. అందరం ఐక్యంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యే గారు.... ఇటువైపు చూడండి...!

- అడుగడుగునా గుంతలే
- గుంతలను తప్పించే క్రమంలో ప్రమాదాలకు ముప్పు
- ఎమ్మెల్యే శ్రావణి చొరవ చూపాలని...

నారాయణ రెడ్డి పల్లి ప్రజలు వేడుకోలు.



**పుట్లూరు – సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లాలోని పుట్లూరు మండలం నారాయణరెడ్డిపల్లి వద్ద మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. రహదారిపై పలుచోట్ల పెద్ద గుంతలు ఏర్పడటంతో ప్రమాదాల ముప్పు నెలకొంది.నార్పల మండలంలోని నరసాపురం నుంచి మద్దిపల్లి, నారాయణరెడ్డిపల్లి మీదుగా పుట్లూరు వరకు సుమారు నాలుగేళ్ల క్రితం ఈ రహదారిని నిర్మించారు. ప్రస్తుతం రహదారి పలుచోట్ల దెబ్బతిని గుంతల మయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుంతలను తప్పించుకుంటూ ప్రయాణించాల్సి రావడంతో ఎదురుగా వచ్చే వాహనాలతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రివేళల్లో గుంతలు స్పష్టంగా కనిపించకపోవడంతో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని ప్రజలు చెబుతున్నారు. అక్కడక్కడా మరమ్మతులు చేపట్టి గుంతలను పూడ్చకపోతే రహదారి పూర్తిగా ధ్వంసమయ్యే పరిస్థితి ఉందని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే శ్రావణి చొరవ తీసుకుని సంబంధిత అధికారులతో రహదారిని పరిశీలింపజేసి, తక్షణమే మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అధికారులు స్పందించి రహదారికి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బంగారు ఆభరణాల చోరీ కేసును

# ఛేదించిన సీఐ హేమంత్ కుమార్ ...!

**- 15 తులాల బంగారు ఆభరణాలు చోరీ..**

**- ముగ్గురు నిందితుల అరెస్ట్.. 5 తులాల బంగారం స్వాధీనం.**

**- మిగిలిన బంగారం కూడా త్వరలో రికవరీ చేస్తాం : సీఐ హేమంత్‌కుమార్...**



**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం :** ఇటుకలపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆకుతోటపల్లి సరిహద్దు ప్రాంతంలో జరిగిన బంగారు ఆభరణాల చోరీ కేసును సిఐ హేమంత్ కుమార్ తన బృందంతో ఛేదించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు ఇటుకలపల్లి సీఐ హేమంత్‌కుమార్ తెలిపారు. పోలీసుల వివరాల మేరకు.. ఆకుతోటపల్లి ప్రాంతంలోని ఓ ఇంట్లో సుమారు 15 తులాల బంగారు ఆభరణాలను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. దీనిపై ఇటుకలపల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు, డీఎస్పీ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చేపట్టారు.పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారంతో శుక్రవారం ఉదయం సుమారు 10.30 గంటల సమయంలో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించారు. వారి వద్ద నుంచి సుమారు 5 తులాల బంగారు ఆభరణాలను రికవరీ చేసినట్లు సీఐ తెలిపారు. నిందితులను ఆకుతోటపల్లికి చెందిన బొగ్గ మధు, ఇటుకలపల్లికి చెందిన కిషోర్, అనంతపురానికి చెందిన పవన్గా పోలీసులు గుర్తించారు. ముగ్గురూ కలిసి చోరీ చేసిన అనంతరం బంగారు ఆభరణాలను పంచుకుని, మిగిలిన వాటిని ముత్తూర్ మనుప్పరం ఫైనాన్స్‌లో కుదువ పెట్టి డబ్బులు తీసుకున్నట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. ఆ డబ్బులను జల్సాలకు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు.ప్రధాన నిందితుడైన మధు డ్రైవర్‌గా పనిచేస్తూ బాధిత కుటుంబానికి పరిచయం ఉన్న వ్యక్తిగా పోలీసులు తెలిపారు. తక్కువ జీతంతో తన ఖర్చులకు డబ్బు సరిపోకపోవడంతో చోరీకి పాల్పడినట్లు వెల్లడించారు. బాధితురాలు కదిరిలో ఉద్యోగం చేస్తుండటంతో ఆమె ఇంట్లో లేని సమయంలో తాళాలు పగలగొట్టి బంగారు ఆభరణాలను చోరీ చేసినట్లు సీఐ హేమంత్‌కుమార్ వివరించారు. చోరీకి గురైన మిగిలిన బంగారు ఆభరణాలను కూడా త్వరలోనే రికవరీ చేస్తామని పోలీసులు తెలిపారు. అరెస్టయిన ముగ్గురు నిందితులపై గతంలో ఎలాంటి నేరచరిత్ర లేదని వెల్లడించారు.



## బాట సుంకలమ్మ వద్ద ఎమ్మెల్సీ దళవాయి రమాదేవికి ఘనస్వాగతం

**స్వాగతం పలికిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ - ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్**



**గుత్తి – సూర్య వాస్తవం :** గుత్తి మండలం బాచుపల్లి గుత్తి బాటసుంకలమ్మ వద్ద ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసి అనంత జిల్లాకు వస్తున్న సందర్భంగా దళవాయి రమాదేవికి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎ మ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ ,టీడీపీ నాయకులు, కార్యకర్తలు వడ్డె సంఘం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కూతురు వివాహానికి ఎంపి, ఎమ్మెల్యేలను ఆహ్వానించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం




**గుత్తి – సూర్య వాస్తవం :** గుత్తి ఈ నెల 30వ తేదీన గుంతక ల్లు శాసన సభ్యులు గుమ్మనూరు జ యరాం కుమార్తెకు మరియు అనం తపురం జిల్లా అధ్యక్షులు పూల నా గరాజు కుమారుడుకి వివాహం నిశ్చ యించడం జరిగింది. ఈసందర్భంగా గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం శుక్రవారం ఉమ్మడి అనంత పురం జిల్లా ఎమ్మెల్యేలను నాయకు లను మర్యాదపూర్వకంగా కలిసి ఈ నెల 30వ తారీకున జరగబోయే త న కూతురు వివాహానికి మీరందరు తప్పకుండ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని వివాహ ఆహ్వాన పత్రికను అనంతపురం జిల్లా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, సత్యసాయి జిల్లా ఎంపీ బి.కె పార్థ సారథి,అనంతపురం అర్బన్ శాసన సభ్యులు దగ్గుబాటి వెంకటేశ్వర, అం దజేసి ఆహ్వానించారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు వెంకట శివుడు యాదవ్‌కు ఆహ్వానం

**- ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరిన త్రైత సిద్ధాంత శ్రీకృష్ణ కమిటీ సభ్యులు**



**గుత్తి – సూర్య వాస్తవం :** గుత్తి అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం గుత్తి పట్టణం లో త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో సెప్టెంబర్ నెల 4వ తేదీ నుంచి 14 తారీకు వరకు నిర్వహించు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు ముఖ్య అతి థిగా హాజరు కావాలని తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు కార్మిక సంక్షేమ శాఖ బోర్డ్ చైర్మన్ వెంకట శివుడు యాదవ్‌ని త్రైత సిద్ధాంత శ్రీకృష్ణ కమిటీ సభ్యులు కోరారు.

## సరస్వతీ విద్యా మందిరంలో ఘనంగా వరలక్ష్మీవ్రతం

**పామిడి – సూర్య వాస్తవం :** స్థానిక పామిడి పట్టణంలోని తలవాలకట్ట ఎదుట గల కోట నిట్టూరు నిలయం సరస్వతి విద్యామందిరం ప్రాథమిక పాఠశాలలో శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మి వ్రతంను మహిళలు ఘనంగా నిర్వహించారు. మహిళలో ఐక్యత, పెంపోంది భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు పెంపొందించేందుకు సామూహిక వ్రతం చేశామని పాఠ శాల ప్రధానాచారి తులసిబాయి తెలిపారు. ఏపి విద్యభారతి ఆదేశాల మేరకు కార్య క్రమం నిర్వహించామన్నారు. వరలక్ష్మి దెవికి వేదపండితుల ద్వారా అష్టోత్తరపూజలు, కథ శ్రావణం చేశారు. పాల్గొన్న భక్తాదులకు తీర్థ ప్రసాదలు అందించారు.



# బటన్లు నొక్కి మభ్యపెట్టే ప్రభుత్వం కాదు

- .. ఎమ్మెల్యే దగ్గుబాటి...!
- రెండేళ్లలో రూ.1,296 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు..
- అనంతపురం జిల్లాకు భారీగా పెట్టుబడులు: ఎమ్మెల్యే దగ్గుపాటి




**అనంతపురం ప్రతినిధి – సూర్య వాస్తవం :** బటన్లు నొక్కి ప్రజలను మభ్యపెట్టే ప్రభుత్వం తమది కాదని, ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గు పాటి ప్రసాద్ అన్నారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన 55వ ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సమస్యలను అడిగి తెలు సుకున్నారు. కొన్ని సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటివరకు 55 ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించగా 1,243 అర్జీలు వచ్చాయని, వాటిలో 1,204 అర్జీలను ఇప్పటికే పరిష్కరించామని తెలిపారు. మరో 39 అర్జీలు రెవెన్యూ, ఇతర శాఖలకు సంబంధించిన సమస్యల కారణంగా పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు మిగిల్చినా వాటిని భరిస్తూ సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి దక్కుతుందని అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షిస్తూ ఉద్యోగాల కల్పన దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులను ఎలాంటి వివాదాలకు తావులేకుండా భర్తీ చేశామని, దీనిపై వైసీపీ అనవసరంగా రాద్ధాంతం చేస్తోందని విమర్శించారు. అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న వారు వాటిని నిరూపించాలని మంత్రి నారా లోకేష్ సవాల్ చేసినా వైసీపీ నాయకులు ముందుకు రావడం లేదన్నారు. రాయలసీమలో హార్టికల్చర్ హబ్ ఏర్పాటుకు రూ.40 వేల కోట్లు కేటాయించడంతో పాటు పీపీపీ విధానంలో మరో రూ.60 వేల కోట్ల పెట్టుబడులను తీసుకొచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. అనంతపురం జిల్లాకు భారీగా పెట్టుబడులు వస్తున్నాయని, పుట్టపర్తికి ఐదో తరం యుద్ధ విమానాల తయారీ పరిశ్రమ రావడం జిల్లాకు గర్వకారణమన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో రెండేళ్లలో రూ.1,296 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఇందులో రూ.300 కోట్లతో రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి చేపట్టామని చెప్పారు. సుమారు 20 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పలు రోడ్ల పనులను కూడా పూర్తి చేశామని ఎమ్మెల్యే వివరించారు.

# దివ్యాంగులకు చేయూత..!

- ఒక్క పైసా ఖర్చు లేకుండా కృత్రిమ చేయి.
- రోటరీ, రెడ్ క్రాస్ వారి మహోత్తర కార్యక్రమం..
- హెల్ప్‌లైన్ : 8866 306 969
- రాయలసీమ ప్రజలకు సామాజిక బాధ్యతతో సమాచారం చేరవేయాలని విజ్ఞప్తి



**అనంతపురం వైద్యం – సూర్య వాస్తవం:** చేయి పోగొట్టుకున్న దివ్యాంగులు తమ శారీరక అవయవంతో పాటు జీవనాధారాన్ని కూడా కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోంది. ముఖ్యంగా పేద కుటుంబాలకు చెందిన దివ్యాంగులు ఖరీదైన కృత్రిమ చేయిని సొంతంగా కొనుగోలు చేయలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి వారికి ఉచితంగా కృత్రిమ చేయి అందించి తిరిగి తమ పనులు చేసుకునేలా చేయూత నందించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. రోటరీ, రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలోని 'ప్రాజెక్టు చేయూత' ద్వారా పనులు చేసుకునేందుకు వీలైన ఎల్ఎన్-4 కృత్రిమ చేతులను ఉచితంగా అందించనున్నారు. ఆగస్టు 30, 2026న అనంతపురంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అర్హత చేయి కోల్పోయిన వ్యక్తులు, మోచేయి కింద కనీసం 4 అంగుళాల మేర మిగిలిన చేయి ఉన్నవారు ఈ కృత్రిమ చేతికి అర్హులు. కృత్రిమ చేయి అవసరమైన వారు ముందస్తుగా నమోదు చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు. కృత్రిమ చేయి అవసరమైన దివ్యాంగులకు ఈ సమాచారం చేరేలా రాయలసీమ ప్రజలు తమకు తెలిసిన వారికి, సోషల్ మీడియా ద్వారా ఈ కార్యక్రమం గురించి తెలియజేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. చేయి లేని

ఒక్క చేయి ఎందరో జీవితాలకు చేయూత ఇస్తుంది

దివ్యాంగులకు మనమూ చేయూతనిద్దాం.. వారి జీవితాల్లో కొత్త ఆశలు నింపుదాం.
హెల్ప్‌లైన్ : 8866 306 969



## ప్రజాస్వామ్యాన్ని పుస్తకాల్లో చదవడం కాదు..

# ప్రత్యక్షంగా తెలుసుకోవాలి...!

- శాసనసభ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించిన విద్యార్థులు.
- స్పీకర్ అయ్యన్నపాత్రుడిని మర్యాదపూర్వకంగా కలిసిన విద్యార్థులు
- నేటి విద్యార్థులే రేపటి ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులన్న డా. డి. శ్రీనివాస మూర్తి



**అమరావతి – సూర్య వాస్తవం :** అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాలను గుంటూరుకు చెందిన పతిబండ్ల సీతారామయ్య హైస్కూల్ విద్యార్థులు గ్యాలరీ నుంచి ప్రత్యక్షంగా వీక్షించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింత కాయల అయ్యన్నపాత్రుడిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థులు శాసనసభ కార్యకలాపాలను ప్రత్యక్షంగా పరిశీలించి.. చట్టాలు ఎలా రూపొందు తాయి, ప్రజా సమస్యలు ఎలా చర్చకు వస్తాయి, ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు ఎలా పనిచేస్తారు, ప్రజాస్వామ్య వ్యవస్థ ఎలా కొనసాగుతుందనే అంశాలను స్వయంగా తెలుసుకున్నారు. శాసనసభ సందర్శన విద్యార్థులకు కేవలం విద్యా విహారయాత్రగా కాకుండా.. ప్రజాస్వామ్య స్ఫూహ, రాజ్యాంగ విలువలు, బాధ్యతాయుతమైన పౌరస్ఫూర్తిని పెంపొం దించే విలువైన అనుభవంగా నిలిచింది. నేటి విద్యార్థులే రేపటి ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులని, చిన్న వయసులోనే ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్ పౌరులను బాధ్యతా యుతంగా తీర్చిది ద్దేందుకు దోహదపడు తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డా. డి. శ్రీనివాస మూర్తి పేర్కొన్నారు.



## అంగరంగ వైభవంగా అంజినమ్మ మనవుడి వివాహ వేడుక...!

**నూతన వధూవరులను ఆశీర్వదించిన సీనియర్ జర్నలిస్ట్ డి.ఎల్. గణేష్ బాబు**





**అనంతపురం టౌన్ -- సూర్య వాస్తవం:** అనంతపురం పట్టణంలోని ఎం.వై.ఆర్. ఫంక్షన్ హాల్‌లో శు క్రవారం నాడు నిఖిల్ సాయి, రూపశ్రీ వివాహ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ శు భకార్యానికి మేనమామ, సీనియర్ జర్నలిస్ట్ డి.ఎల్. గణేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ప్రత్యేకంగా అభినందించారు. నూతన దంపతులు జీవితాంతం సుఖసంతోషాలతో, అన్యోన్యంగా జీవించాలని ఆకాంక్షిస్తూ వారికి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెళ్లికొడుకు తల్లిదండ్రులు రిటైర్డ్ హెడ్‌మాస్టర్ అన్నేపల్లి నాగరాజు, డి.ఎల్. విజయలక్ష్మి, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## ఓజిలి మండలం కర్రబల్లవోలులో దళిత రైతుల భూముల్లో రోడ్డు వివాదం..

**- బలవంతంగా రోడ్డు వేయడానికి యత్నించిన దళారులపై గ్రామస్థుల ఆందోళన**



**దొరవారిసత్రం– సూర్య వాస్తవం:** తిరుపతి జిల్లా,ఓజిలి మండలం,కర్రబల్లవోలు దళిత రైతులకు చెందిన భూముల్లో అనుమతి లేకుండా రోడ్డు వేయాలని కొందరు దళారులు ప్రయత్నించడంతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది.కర్రబల్లవోలు గ్రామంలోని దళిత రైతులకు చెందిన సాగు భూముల మధ్యలో కొత్తగా రోడ్డు వేయాలంటూ స్థానిక దళారులు జేసీబీలు తీసుకొచ్చారు.ముందస్తు సమాచారం, అనుమతి లేకుండా భూములను చదును చేయడం ప్రారంభించడంతో రైతులు అడ్డుకున్నారు.మా భూముల్లో మమ్మల్ని అడగకుండా రోడ్డు ఎలా వేస్తారు.దళితులు పంట చేసుకునే పొలంలో రోడ్డు ఎలా వేస్తారు అంటూ దళిత రైతులు,కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని నిరసన తెలిపారు.దీంతో రెండు వర్గాల మధ్య వాగ్వాదం జరిగింది.దళిత రైతులపై ఇలా జరగడంతో దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం వ్యక్తం చేస్తున్నాయి.రోడ్డు వేయడం మాపకపోతే ఓజిలి ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట నిరసనకు దిగుతామంటూ హెచ్చరిచారు.

## నాయుడుపేటలో డివైడర్‌పైనే సంచార జాతుల జీవనం

**- మృతదేహానికి ఫ్రీజర్ పెట్టేందుకు కరెంట్ లేక అవస్థలు**

**- మృతదేహానికి కరెంట్ కష్టాలు.. అధికారుల స్పందనపై ఆగ్రహం..కమిషనర్**



**దొరవారిసత్రం – సూర్య వాస్తవం :** తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలో ఇల్లు, స్థలం లేక డివైడర్లపైనే జీవనం సాగిస్తున్న సంచార జాతి కుటుంబాలకు కనీస సౌకర్యాలు కూడా అందడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తాజాగా ఆ వర్గానికి చెందిన ఓ వ్యక్తి మృతి చెందడంతో మృతదేహాన్ని భద్రపరిచేందుకు ఫ్రీజర్ ఏర్పాటు చేసినప్పటికీ,విద్యుత్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.బంధువులు మృతదేహం కోసం ఫ్రీజర్‌ను ఏర్పాటు చేయగా, దానిని వినియోగించేందుకు విద్యుత్ అవసరం ఏర్పడింది.దీంతో విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించగా అధికారులు స్పందించి లైన్‌మన్‌ను పంపించారు. అయితే,ఈ ప్రాంతంలోని విద్యుత్ లైన్ మున్సిపల్ పరిధికి సంబంధించినదని, ముందుగా మున్సిపల్ కమిషనర్‌ను సంప్రదించాలని లైన్‌మన్ సూచించినట్లు సంచార జాతి ప్రజలు తెలిపారు.కమిషనర్‌ను ఫోన్ ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించినప్పటికీ ఫోన్‌కు స్పందించలేదని వారు ఆరోపిస్తున్నారు.మరోవైపు మృతదేహం ఎక్కువసేపు ఫ్రీజర్ లేకుండా ఉండటంతో దుర్వాసన వస్తోందని, చుట్టుపక్కల ఉన్న దుకాణాల యజమానులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు చెబుతున్నారు.ఇల్లు,స్థలం లేక డివైడర్లపైనే జీవిస్తున్న తమకు కనీసం మృతదేహాన్ని భద్రపరుచుకునేందుకు అవసరమైన విద్యుత్ సౌకర్యం కూడా కల్పించకపోవడం ఎంతవరకు సమంజసమని సంచార జాతి ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ సౌకర్యం కల్పించడంతో పాటు, సంచార జాతి కుటుంబాల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని వారు కోరుతున్నారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని చుట్టుపక్కల దుకాణాల యజమానులు కూడా విజ్ఞప్తి చేస్తున్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి..

**- ద్విచక్ర వాహనదారునికి కౌన్సిలింగ్**

**- నాయుడుపేట పట్టణ ఎస్ఐ ఎం.శివశంకర్ రావు**

**దొరవారిసత్రం –సూర్య వాస్తవం:** ద్విచక్ర వాహనదారుల తోపాటు వాహనదారులందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నాయుడు పేట పట్టణ ఎస్సై ఎం. శివశంకరరావు సూచించారు.శుక్రవారం ఆయన నాయుడుపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ట్రాఫిక్ పై పరిశీలన చేశారు.ఈ సందర్భంగా 5 మంది కుటుంబ సభ్యులతో ప్రమాద భరితంగా వెళుతున్న ద్విచక్ర వాహన దారుని గుర్తించి,ఆపి కౌన్సిలింగ్ ఇచ్చారు.పరిమితికి మించి ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేయడం ప్రమాదకరమని హెచ్చరించారు. కుటుంబ సభ్యుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వాహనదారునికి సూచించారు.వాహన రిజిస్ట్రేషన్ పేపర్లతో పాటు లైసెన్సు కలిగి ఉండాలని తెలిపారు.వాహనం నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని తెలియజేశారు. ఇకపై ప్రమాదకర ప్రయాణం చేయకూడదని హెచ్చరించి, మొదటి తప్పుగా క్షమించి కౌన్సిలింగ్ అనంతరం వారిని పంపించారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ ఎస్సై శివ శంకర్ రావు తెలియజేశారు.



## చంద్రగిరి పరిధిలో

# అంతర్‌జిల్లా ద్విచక్ర వాహనాల దొంగల ముఠా అరెస్ట్

- ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసిన చంద్రగిరి పోలీసులు.
- సుమారు రూ.20 లక్షల విలువచేసే 18 ద్విచక్ర వాహనాలు మరియు 1 ఆటో స్వాధీనం.
- తిరుపతి,చిత్తూరు,నెల్లూరు జిల్లాల్లోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీలకు పాల్పడిన ముఠా.
-సాంకేతిక ఆధారాలు, సమర్థవంతమైన దర్యాప్తుతో కేసుల ఛేదన.
- పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు,ఐపీఎస్.



**దొరవారిసత్రం– సూర్య వాస్తవం :**

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, ఆదేశాల మేరకు జిల్లాలో ద్విచక్ర వాహనాల చోరీలను అరిక ్టేందుకు ప్రత్యేక నిఘా,సమర్థవంతమైన దర్యాప్తు చేపట్టిన చంద్రగిరి పోలీసులు కీలక పురోగతి సాధిం చారు.ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయం (డీపీవో),తిరుపతిలో ఏర్పాటు చేసిన పత్రికా సమా వేశంలో జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్. కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. చంద్రగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ద్విచక్ర వాహనాల చోరీ కేసుల దర్యాప్తులో భాగంగా ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.అరెస్ట్ చేసిన నిందితుల్లో (1) పఠాన్ అఫ్రోజ్ (21), పడారుపల్లి,నెల్లూరు జిల్లా. (2) ఎణిమేటి లోచన్ నివాస్ (19)చెర్లపల్లి గ్రామం, పట్టు మండలం,చిత్తూరు జిల్లా.(3) కృష్ణప్ప ఆచారి సాయి కృష్ణ (18),చంద్రగిరి మండలం,తిరుపతి జిల్లా. (4) మదారపు వంశీకృష్ణ (19),చంద్రయ్యగారిపల్లి, చిత్తూరు జిల్లా.(5) నీరుకొండ జితేంద్ర బెనర్జీ (20), చంద్రగిరి మండలం,తిరుపతి జిల్లా.(6) పందల సతీష్ బాబు (28),పడారుపల్లి,నెల్లూరు జిల్లా.

21-08-2026 ఉదయం 8:00 గంటలకు నారావారిపల్లి--భీమవరం రోడ్డులోని శేషాపురం శివాలయం సమీపంలో నిందితులను అరెస్ట్ చేశారు. నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు అదే రోజు మధ్యాహ్నం 12:15 గంటలకు శ్రీనివాసమంగాపురం గ్రామ సమీపంలోని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో దాచిపెట్టిన ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.దర్యాప్తులో భాగంగా చంద్రగిరిలో 7 కేసులు,ఎస్వీయూ క్యాంపస్ 3 కేసులు,తిరుపతి రూరల్ 2 కేసులు,తిరుచానూరు 1 కేసు,శ్రీకాళహస్తి- × టౌన్ 2 కేసులు,నెల్లూరు రూరల్ 2 కేసులు,వేదాయపాళెం 1 కేసు,మనుబోలు 1 కేసు, తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీకి గురైన మొత్తం 18 ద్విచక్ర వాహనాలు మరియు 1 ఆటో స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న వాహనాల మొత్తం విలువ సుమారు రూ.20 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.ఈ కేసును ఛేదించడంలో చంద్రగిరి ాణూూా శ్రీ బి. ప్రసాద్, సీఐ ఎం. సురేష్ కుమార్, ఎస్ఐ బి.రవి ప్రకాష్ రెడ్డి, ఎస్ఐ ఈ. అరుణాచలంతో పాటు హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు సమన్వయంతో పనిచేసి కీలకంగా వ్యవహరించారు.వారి సమర్థవంతమైన దర్యాప్తు, కృషిని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ప్రత్యేకంగా అభినందించారు.జిల్లాలో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడే వ్యక్తులు, ముఠాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.ప్రజలు తమ వాహనాలను భద్రంగా ఉంచుకోవడంతో పాటు, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.



# ఏర్పేడు పోలీసుల కీలక విజయం

-వరుస గొలుసు దొంగతనాల కేసుల ఛేదన
- ఇద్దరు నిందితుల అరెస్ట్ 75 గ్రాముల బంగారు ఆభరణాలు, కేటీఎమ్ డుకే 250 మోటార్ సైకిల్ స్వాధీనం
- సుమారు రూ.11.25 లక్షల విలువైన సొత్తు రికవరీ
- మహిళలను లక్ష్యంగా చేసుకుని గొలుసు దొంగతనాలకు పాల్పడిన నిందితులు అరెస్ట్
- కేసులను ఛేదించిన ఏర్పేడు పోలీసు బృందాన్ని అభినందించిన జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు



**దొరవారిసత్రం – సూర్య వాస్తవం :** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, ఐపీఎస్.ఆదేశాల మేరకు జిల్లాలో గొలుసు దొంగతనాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి,నమోదైన కేసులను ఛేదించేందుకు చర్యలు చేపట్టారు.ఈ క్రమంలో ఏర్పేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎర్పేడు, మర్రిమంద, వికృతమాల హరిజనవాడ, గోవిందవరం,పల్లం హరిజనవాడ గ్రామాల్లో 2024,2025,2026 సంవత్సరాల్లో నమోదైన వరుస గొలుసు దొంగతనాల కేసులను ఏర్పేడు పోలీసులు సమర్థవంతంగా ఛేదించారు.ఈ కేసులకు సంబంధించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 75 గ్రాముల బంగారు ఆభరణాలు, నేరాలకు ఉపయోగించిన కేటీఎం డుకే 250 మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తు మొత్తం విలువ సుమారు రూ.11.25 లక్షలు.ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఏర్పేడు పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో తిరుపతి జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్ ఒ క్రైమ్స్ ఇన్‌చార్జ్) ఏ. శ్రీనివాసులు గారు వెల్లడించారు. 21-08-2026 ఉదయం 11:30 గంటలకు,ఏర్పేడు పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. శ్రీకాంత్ రెడ్డి, సబ్-ఇన్‌స్పెక్టర్లు శ్రీ ఎన్. శ్రీకాంత్ రెడ్డి, శ్రీ టి. ఇమామ్ హుస్సైన్ బాబా మరియు సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పేడు మండలం కోబాక ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు.

1. యానాది విక్టర్ విజయ్ రాజ్ (22),కుమ్మరమిట్ట గ్రామం,మోదుగులపాలెం ఏర్పేడు
2. యానాది డేవిడ్ కుమార్ (19),కుమ్మరమిట్ట గ్రామం,మోదుగులపాలెం ఏర్పేడు.

- స్వాధీనం చేసుకున్న సొత్తు
- 75 గ్రాముల బంగారు ఆభరణాలు -- సుమారు రూ.9,75,000
- కేటీఎం డుకే 250 మోటార్ సైకిల్ -- సుమారు రూ.1,50,000
- మొత్తం విలువ -- సుమారు రూ.11,25,000

పోలీసుల దర్యాప్తులో మొదటి నిందితుడు యానాది విక్టర్ విజయ్ రాజ్ తిరుపతిలోని ఆటోనగర్‌లో ఉన్న రంగనాథ్ ఐటిఐ కళాశాలలో ఎలక్ట్రికల్ కోర్సు చదివినట్లు,రెండవ నిందితుడు యానాది డేవిడ్ కుమార్ అతని బంధువుగా ఉన్నట్లు వెల్లడైంది. ఇద్దరూ మద్యపానం, జల్సాలకు అలవాటు పడి, వాటికి అవసరమైన డబ్బు కోసం మహిళలను లక్ష్యంగా చేసుకుని బంగారు గొలుసుల దొంగతనాలకు పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ క్రమంలో ఏర్పేడు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఐదు గొలుసు దొంగతనాల కేసులను ఛేదించి, వాటికి సంబంధించిన మొత్తం 75 గ్రాముల బంగారు ఆభరణాలను రికవరీ చేశారు.జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్.,లి గారి ఆదేశాల మేరకు, క్రైమ్స్ అదనపు ఎస్పీ ఏ. శ్రీనివాసులు పర్యవేక్షణలో,రేణిగుంట ఎస్ డీపీవో వై. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేశారు.ఈ కేసు చేదనలో సీఐ , ఏర్పేడు బి.శ్రీకాంత్ రెడ్డి,ఎస్ఐ,ఎన్.శ్రీకాంత్ రెడ్డి, ఎస్ ఐ టి.ఇమామ్ హుస్సైన్ బాబా,ఏఎస్ఐ ధర్మ సింగ్ పీసీ,అరుణ్ కుమార్,పీసీ,మునేంద్ర బాబు, పీసీ,నమోరంగా,వారిని జిల్లా ఎస్పీ అభినందించారు.

**"ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి"**

మహిళలను లక్ష్యంగా చేసుకుని బంగారు గొలుసులు లాక్కెళ్లే నేరాల నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా మహిళలు బయటకు వెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు తమ ప్రాంతంలో సంచరిస్తున్నట్లు గుర్తించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్-112కు కాల్ చేయాలని సూచించారు.

**జిల్లా ఎస్పీ హెచ్చరిక**

ప్రజల ప్రాణాలు, ఆస్తుల భద్రతకు భంగం కలిగించే నేరాలకు పాల్పడే వారిపై తిరుపతి జిల్లా పోలీసులు చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు హెచ్చరించారు.వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే వ్యక్తులు, ముఠాలను గుర్తించి వారి కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా, సమర్థవంతమైన దర్యాప్తు కొనసాగుతుందని స్పష్టం చేశారు. వరుస గొలుసు దొంగతనాల కేసులను సమర్థవంతంగా ఛేదించి, నిందితులను అరెస్ట్ చేసి, చోరీ సొత్తును రికవరీ చేయడంలో విశేష ప్రతిభ కనబరిచిన ఏర్పేడు పోలీసు అధికారులు,సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



## నేడు చెన్నైలో

# షావుకారు జానకి అంత్యక్రియలు




ప్రముఖ సీనియర్ నటి, పద్మశ్రీ పురస్కార గ్రహీత షావుకారు జానకి (94) అంత్యక్రియలు శనివారం మధ్యాహ్నం చెన్నైలోని బెసెంట్ నగర్ శ్మశానవాటికలో జరగనున్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. శనివారం ఉదయం నుంచి అభిమానులు, ప్రజల సందర్శనార్థం ఆమె భౌతికకాయాన్ని నివాసంలో ఉంచి, మధ్యాహ్నం అనంతరం అంతిమ సంస్కారాలను పూర్తి చేయనున్నారు.వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమె, చెన్నైలోని తన నివాసంలో శుక్రవారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. 1931 డిసెంబర్ 12న జన్మించిన ఆమె అసలు పేరు శంకరమంచి జానకి. 'షావుకారు' చిత్రంతో వెండితెరకు పరిచయమైన ఆమెకు, ఆ సినిమా పేరే ఇంటిపేరుగా స్థిరపడిపోయింది.దాదాపు ఏడు దశాబ్దాల సుదీర్ఘ సినీ ప్రస్థానంలో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో 400కు పైగా చిత్రాల్లో నటించి ఆమె తనదైన ముద్ర వేశారు. జానకి మృతి పట్ల చిరంజీవి, కమల్ హాసన్, జూనియర్ ఎన్టీఆర్, విష్ణు మంచు వంటి పలువురు సినీ ప్రముఖులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆమెకు ముగ్గురు సంతానం, నలుగురు మనుమలు, నలుగురు మునిమనుమలు ఉన్నారు.

# 'ఇరుముడి' -మూవీ రివ్యూ!




రవితేజ సినిమా అంటే కొన్ని లెక్కలు ఉంటాయి. లవ్ .. రొమాన్స్ .. యాక్షన్ .. ఎమోషన్ .. కామెడీకి మాస్ టచ్ ఇస్తూ ఆయన సినిమాలు నడుస్తుంటాయి. తెరపై ఆయన పాత్ర జోరుగా.. హుషారుగా .. సరదాగా .. సందడీగా సాగిపోతూ ఉంటుంది. అయితే అందుకు భిన్నంగా ఈ సారి ఆయన సినిమాకి డివోషనల్ టచ్ ఇస్తూ, శివ నిర్వాణ ఓ కథను రెడీ చేసుకున్నాడు. ఆ సినిమానే 'ఇరుముడి'. మైత్రీ మూవీ మేకర్స్ వారు నిర్మించిన ఈ సినిమా, ఈ రోజునే థియేటర్లకు వచ్చింది. వరుస ఫ్లాపులతో ఉన్న రవితేజకు ఈ సినిమా హిట్ ఇస్తుందా లేదా? అనేది ఇప్పుడు చూద్దాం.త్రినాథ్ (రవితేజ) ఆయన భార్య కావేరి (ప్రియా భవాని శంకర్) 'పొల్లూరు' అనే విలేజ్ లో నివసిస్తూ ఉంటారు. వారి ఏకైక సంతానమే మణెమ్మ (బేబీ నక్షత్ర). త్రినాథ్ కి రెండు ఎకరాల అరటితోట ఉంటుంది. దానిపై వచ్చిన ఆదాయంతోనే అతను తన కుటుంబాన్ని నెట్టుకొస్తుంటాడు. త్రినాథ్ కి 'గురుస్వామి' (సాయికుమార్) అంటే చాలా ఇష్టం. ఎందుకంటే త్రినాథ్ ను అయ్యప్ప దిశగా నడిపించింది ఆయనే. అయ్యప్ప దయ వల్లనే తనకి కూతురు పుట్టిందని భావించిన త్రినాథ్, ప్రతి ఏడాది దీక్ష తీసుకుని శబరిమల వెళ్లి వస్తుంటాడు. కూతురు మణి అంటే త్రినాథ్ కి ప్రాణం. అందువల్లనే ఆ పాపకి ఇచ్చిన మాట కోసం మందు మానేస్తాడు. ఏ రోజుకు ఆ రోజు ఏం జరిగిందని అతను కూతురును కనుక్కోవడం .. ఏ మాత్రం దాచకుండా తండ్రికి చెప్పడం ఆ పాపకి అలవాటు. ఈ కారణంగానే ఏం జరిగినా తన వెనుక తన తండ్రి ఉన్నాడనే ఒక నమ్మకం ఆ పాపకి కలుగుతుంది. ఇలాంటి పరిస్థితులలోనే పిల్లల పట్ల చాలా కఠినంగా వ్యవహరించే ధనలక్ష్మి (శ్వాసిక ) ఆ పాప చదువుకునే గవర్నమెంట్ స్కూల్ కి టీచర్ గా వస్తుంది. గురుస్వామి కూతురు గాయత్రితో కలిసి స్కూల్ కి వెళ్లి వస్తుంటుంది. ఇంకా ఊళ్లో ఎర్రాజీ (అజయ్ ఘోష్) కొడుకు నాగులు రౌడీయిజం చేస్తుంటాడు. అదే సమయంలో ఈ పిల్లలు స్కూల్ కి వెళ్లి వచ్చే దారిలో 'డొంకరాయి' అనే విలేజ్ ఉంటుంది. అక్కడ ఒక నలుగురు పోకిరీలు మకాం పెడతారు. ఆడపిల్లలను వేధిస్తూ ఉంటారు. అమ్మాయిలందరినీ తన కూతుళ్లుగా భావించే త్రినాథ్, స్కూల్ టీచర్ మొదలు, దారికాసే పోకిరీల నుంచి .. పెద్ద మనుషుల ముసుగులో ఉండే తోడేళ్ల నుంచి వాళ్లను ఎలా కాపాడుకుంటాడు? అందుకోసం ఏం చేస్తాడు? అనేదే మిగతా కథ. ప్రతి తండ్రికి తన కూతురే ప్రపంచం. కూతురు తరువాతనే ఎవరైనా .. ఆ మాటకొస్తే తానైనా. కూతురు కోసమే బ్రతికే తండ్రులు ఎంతోమంది ఉన్నారు. వాళ్లంతా కూడా 'ఏం కావాలమ్మా?' అనే మాట ప్రతిసారి అడుగుతూనే ఉంటారు. కానీ ఈ రోజున ఏం జరిగిందమ్మా .. ఎవరైనా భయపెట్టారా .. బెదిరించారా? అలాంటి సంఘటనలు ఏమైనా చూశావా? అని మాత్రం అడగరు. అలా అడగడం అలవాటైతే .. చెప్పడం ఆ కూతురుకు అలవాటు చేస్తే ఎలా ఉంటుందనేదే ఈ సినిమా కథ.కూతురే లోకంగా .. కుటుంబమే సర్వంగా బ్రతికే ఒక తండ్రి కథ ఇది. ఊళ్లో ఉన్న ఆడపిల్లలంతా తన కూతులాంటివారేనని భావించే ఆ తండ్రి, శత్రువులు తన కూతురును టచ్ చేయడానికి ప్రయత్నిస్తే ఏం చేస్తాడు? అనే ప్రధానమైన అంశం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఊరు మనుషులలో మంచితనమూ ఎక్కువే .. అమాయకత్వము ఎక్కువే. ఆడపిల్ల ఉంటే భయానికి మరింత దగ్గరగా బ్రతుకుతారని భావించిన మృగాలపై ఒక ఆడపిల్ల తండ్రి చేసిన పోరాటమే ఈ సినిమా.

ఈ సినిమా మొత్తంలో చెప్పుకోదగిన సీన్ ఒకటి ఉంది. తాను అయ్యప్ప మాల వేసుకుంటే, తన శత్రువులు తనపై దాడి చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలుసుకున్న త్రినాథ్, తన ఊరు సెంటర్ కి వచ్చి తనతో తలపడాలనీ .. లేదంటే శరణాలు చెప్పి వెళ్లిపొమ్మని చాటింపు వేయించడం కొత్తగా అనిపిస్తుంది. ఇక రవితేజ ట్రాలీ ఆటోను రౌడీమూకలు ఛేజ్ చేయడం ఇంట్రెస్టింగ్ గా సాగుతుంది. తన కూతురు నిద్రపోతుందనీ .. అటు వైపువచ్చే వెహికల్స్ ఏవీ హారన్ కొట్టకూడదనే సీన్ తో రవితేజ ఎంట్రీ ఉంటుంది. ఆ తరువాత కథ చుట్టూ తిరిగి ప్రీ క్లైమాక్స్ ముందు అదే సీన్ దగ్గరికి వచ్చి ఆగుతుంది. అయితే అప్పుడు కనిపించే సందర్భం వేరు. ఈ సీన్ మనసును కదిలించి వేస్తుంది. ప్రతిసారి త్రినాథ్ 'స్వామి శరణం' అంటూ బరిలోకి దిగిపోవడం ఆడియన్స్ ను ఉత్సాహపరుస్తుంది. తన ఊరు ఆడపిల్లలు సేఫ్ గా ఉండాలంటే 'నాగులు' బ్రతక్కూడదని భావించిన త్రినాథ్ అతనిని చంపడానికి వెళతాడు. అయితే అతను ఒక ముసుగు వ్యక్తి చేత దారుణంగా చంపబడతాడు. ఆ వ్యక్తి ఎవరు? నాగులను చంపవలసిన అవసరం ఇంకా ఎవరికి ఉంది? అనే ఒక సందేహంతో ప్రేక్షకులు ఉండగానే ఇంటర్వెల్ బ్యాంగ్ పడుతుంది. ఇక సెకండాఫ్ అంతా బలమైన ట్విస్ట్ లను పరిచయం చేస్తూ పరిగెడుతుంది. యాక్షన్ .. ఎమోషన్ తో కూడిన క్లైమాక్స్ కన్నీళ్లు పెట్టిస్తుంది. చివర్లో వచ్చే సన్నివేశాలలో తమిళ సినిమాలు ఫ్లేవర్ కనిపిస్తుంది.



## టీమిండియా-ఆఫ్ఘనిస్థాన్

# టీ20 సిరీస్ తేదీలు మారే అవకాశం!



భారత్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య జరగనున్న మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ తేదీలను మార్చే విషయమై ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు (ఏసీబీ), భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)తో చర్చలు జరుపుతోంది. గణేశ్ చతుర్థి పండుగను దృష్టిలో ఉంచుకుని, ప్రేక్షకుల హాజరుతో పాటు టెలివిజన్ వీక్షకుల సంఖ్యను పెంచుకునే వ్యూహంతో ఏసీబీ ఈ ప్రతిపాదన చేసినట్లు తెలుస్తోంది.వాస్తవానికి ఈ సిరీస్‌ను సెప్టెంబర్ 13, 15, 17 తేదీల్లో న్యూఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో నిర్వహించాలని నిర్ణయించారు. అయితే, ఏసీబీ ఇప్పుడు ఈ తేదీలను సెప్టెంబర్ 11, 13, 14గా మార్చాలని కోరుతోంది. ఈ సిరీస్‌కు ఆఫ్ఘనిస్థాన్ ఆతిథ్యం ఇస్తుండగా, వారికి సొంతగడ్డపై అంతర్జాతీయ మ్యాచ్‌లు నిర్వహించేందుకు మైదానాలు లేకపోవడంతో భారత్‌నే వేదికగా ఎంచుకుంది."ఈ విషయంపై ఏసీబీ, బీసీసీఐతో చర్చిస్తోంది. సోమవారం నాటికి అధికారికంగా ఆమోదం లభించవచ్చు. సెప్టెంబర్ 14న ఒక మ్యాచ్ జరిగే అవకాశం ఎక్కువగా ఉంది" అని సిరీస్ ప్రసార హక్కులు పొందిన ఐటీడబ్ల్యూ యూనివర్స్ సహ-వ్యవస్థాపకుడు భైరవ్ శాంత్ శుక్రవారం మీడియాకు తెలిపారు.మరోవైపు, ఈ మార్పుల గురించి తమకు ముందుగా ఎలాంటి సమాచారం లేదని ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (డీడీసీఏ) అధికారి ఒకరు తెలిపారు. అయితే, షెడ్యూల్ మార్పుపై తుది నిర్ణయం తీసుకునే అధికారం ఏసీబీదేనని బీసీసీఐ స్పష్టం చేసింది. "ఇది ఆఫ్ఘనిస్తాన్ నిర్ణయం, మాది కాదు. వారు తమ దేశంలో మైదానాలు లేనందున ఇక్కడ సిరీస్ నిర్వహిస్తున్నారు. కాబట్టి తుది నిర్ణయం ఏసీబీ నుంచే వస్తుంది," అని బీసీసీఐ అధికారి ఒకరు వివరించారు.

ఈ టీ20 సిరీస్‌తో ఇరు జట్ల మధ్య మల్టీ-ఫార్మాట్ సిరీస్ పూర్తికానుంది. గత జూన్‌లో జరిగిన వన్-ఆఫ్ టెస్ట్, మూడు వన్డేల సిరీస్‌ను భారత్ క్లీన్‌స్వీప్ చేసింది. రాబోయే టీ20 సిరీస్ సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్ష ప్రసారం కానుండగా, ఫ్యాన్‌కోడ్ స్ట్రీమింగ్ హక్కులను కలిగి ఉంది.



## వరల్డ్ ఛాంపియన్ షిప్‌లో

# పుల్లెల గాయత్రి గోపీచంద్ దూకుడు... పతకం ఖాయం

- ప్రపంచ ఛాంపియన్‌షిప్ సెమీస్‌కు గాయత్రి-ట్రీసా జోడీ
- 15 ఏళ్ల తర్వాత మహిళల డబుల్స్‌లో భారత్‌కు పతకం ఖాయం
- క్వార్టర్స్‌లో చైనా జోడీపై హోరాహోరీ పోరులో గెలిచిన భారత ద్వయం
- 2011లో చివరిసారి పతకం సాధించిన గుత్తా జ్వాల-అశ్విని పొన్నప్ప

భారత బ్యాడ్మింటన్ రంగంలో ఒకటిన్నర దశాబ్ద కాలంగా సాగుతున్న నిరీక్షణకు తెరపడింది. యువ క్రీడాకారిణులు గాయత్రి గోపీచంద్ – ట్రీసా జాలీ ద్వయం ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పతకాన్ని ఖాయం చేసుకుంది. మహిళల డబుల్స్ విభాగంలో సెమీ ఫైనల్స్‌కు చేరుకోవడం ద్వారా వీరు ఈ చారిత్రక ఘనతను సొంతం చేసుకున్నారు. ఉత్కంఠభరితంగా సాగిన క్వార్టర్ ఫైనల్ పోరులో గాయత్రి – ట్రీసా జోడీ, చైనాకు చెందిన జియా యిఫాన్ – జాంగ్ షుక్సియాన్ జంటపై అద్భుత విజయం సాధించింది. తొలి గేమ్‌ను 16–21 తేడాతో కోల్పోయినప్పటికీ, భారత ద్వయం అసాధారణ రీతిలో పుంజుకుంది. ఆ తర్వాత రెండు గేమ్‌లను 21–15, 21–13 స్కోరుతో వరుసగా కైవసం చేసుకుని మ్యాచ్‌ను గెలుచుకుంది. ఈ విజయంతో సెమీస్‌లో అడుగు పెట్టిన భారత జోడీ, కనీసం కాంస్య పతకాన్ని ఖాయం చేసుకుంది.ప్రపంచ ఛాంపి యన్‌షిప్ మహిళల డబుల్స్ విభాగంలో భారత క్రీడాకారిణులు పతకం సాధించడం గత 15 ఏళ్లలో ఇదే తొలిసారి. చివరగా 2011లో గుత్తా జ్వాల – అశ్విని పొన్నప్ప జోడీ కాంస్య పతకాన్ని గెలుచుకుంది. ఇటీవలే ప్రతిష్ఠాత్మక అర్జున అవార్డుకు ఎంపికైన గాయత్రి, ట్రీసాతో కలిసి బరిలోకి దిగి అంచనాలకు తగ్గట్టుగా రాణించింది. ఒకవేళ సెమీ ఫైనల్‌లోనూ విజయం సాధిస్తే, ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్‌కు చేరిన తొలి భారత మహిళల డబుల్స్ జోడీగా వీరు సరికొత్త చరిత్ర సృష్టిస్తారు.

# ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలి

### - జిఎస్టి లేకుండా చిత్తు పేపర్లపై బిల్లులు వేస్తున్న దుకాణాలను వెంటనే సీజ్ చేయాలి - బాధితుల ఆవేదన







**చిత్తూరు -సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లాలోని చిత్తూరు పట్టణంలో ఎస్టేట్లోని కొన్ని మెకానిక్ పార్ట్స్ అమ్మే దుకాణాల్లో విచ్చలవిడిగా ఎమ్మార్పీ ధరలకంటే వేలాది రూపాయలు అధికంగా వసూలు చేస్తూ వాహనదారుల ముక్కు పిండి వసూలు చేస్తున్నట్లు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అంతేకాకుండా వారికి బిల్లులు వేయాల్సిన జిఎస్టి లేకుండా చిత్తు పేపర్ల పైన బిల్లులు వేసి ఇవ్వడంతో పలు అనుమానాలకు తావిస్తోందని పలువురు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు కూడా అలాంటి దుకాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్లే రోజురోజుకు




దుకాణదారులు పేద ప్రజల సొమ్మును దోచుకుంటున్నారని వారు అంటున్నారు. గత కొన్ని రోజుల క్రితం చిత్తూరులోని పట్టణంలో కార్ పార్ట్స్ అమ్మే ఎస్టేట్ లోని పలమనేర్ రోడ్డు లోని బిస్మిల్లా ఆయిల్ దుకాణంలో కారుకు సంబంధించిన క్లచ్ ప్లేటు. రిలీజ్ బేరింగ్ కొనుగోలు చేయగా దుకాణదారుడు దానిపైన ఎమ్మార్పీ ధరలు కొట్టివేసి ఎంఆర్పి దల్లపై వేలాది రూపాయలు అధికంగా వసూలు చేయడంతో బాధితులు తీవ్ర ఆవేదనకు గురవుతూ అధికారులు కు పత్రిక రూపంగా తెలియజేస్తున్నారు ఇలాంటి వారిని ఊరికే వదలరాదని ఇలా ఎమ్మార్వో ధరలను కొట్టివేసి అధికంగా వేలాది రూపాయలు వసూలు చేసే దుకాణదారుడు వెంటనే సీజ్ చేయాలని సంబంధిత అధికారులకు తెలుపుకుంటున్నారు. ఇలా రోజుకు ఎంతమంది దగ్గర లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారు దుకాణదారులపై దాడులు జరిపితే గాని తెలియరాదని చిత్తూరు పట్టణవాసులు కూడా పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని సంబంధిత బిల్లు గల దుకాణంపై పర్యవేక్షించి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

# నిజాయితీ నమ్మకానికి పెద్ద పీట వేసిన పవన్ కళ్యాణ్

### - జనసేన స్థానిక సంస్థల విధివిధానాల కమిటీలో యనమాల భాస్కర్ కు స్థానం హర్షం వ్యక్తం చేసిన ఆనాల సునీల్

**చిట్వేలి -సూర్య వాస్తవం:** యనమల భాస్కర్ వ్యక్తి ఉన్నత చదువులు చదువుకుని సాఫ్ట్వేర్ రంగంలో అత్యంత స్థానంలో ఉన్నప్పటికీ కూడా నిజాయితీ నమ్మకం సేవ చేయాలి అనే సంకల్పం రాజకీయాలలో కొత్తదనం కొత్త ఒరవడిని సృష్టిస్తున్న పవన్ కళ్యాణ్ ఆశయాలు వచ్చి ఆయనకు జనసేన పార్టీలో చేదోడువాదోడుగా ఉండేందుకు జనసేన పార్టీలో చేరడం ఆయన క్రెడిబిలిటీ నమ్మకాన్ని చూసిన పవన్ కచ్చితంగా ఆయన సేవలను వినియోగించుకోవాలని జనసేన పార్టీని రాష్ట్రవ్యాప్తంగా బలపడే విధంగా చర్యలు తీసుకునేందుకు రాష్ట్రస్థాయిలో వేసిన ఉన్నత స్థాయి కమిటీలో కోడూరు మండల జనసేన సీనియర్ నాయకులు యనమల భాస్కర్కు స్థానం కల్పించడం పట్ల జనసేన పార్టీ యువ నాయకులు ఆనాల సునీల్ కుమార్ హర్షాత్రేఖాలు వ్యక్తం చేశాడు నమ్మకం నిజాయితీగా పని చేస్తే కచ్చితంగా జనసేన పార్టీలో గుర్తింపు ఉంటుంది అనడానికి యనమల భాస్కర్ కు కల్పించిన స్థానాన్ని బట్టి అర్థమవుతుంది పార్టీ అధ్యక్షుడు తీసుకున్న నిర్ణయాన్ని ఎలాంటిదైనా సరే ఆ పార్టీలో ఉన్న జనసేన కార్యకర్తలు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ను అవమానించినట్లే అని ఆయన అన్నారు కచ్చితంగా రాష్ట్రస్థాయి నాయకులు ఆదేశానుసారం పవన్ అన్న ఆశయాలు నెరవేర్చేందుకు ఎప్పుడు కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని ఉన్నారు కోడూరు నియోజకవర్గంలో జనసేన పార్టీని తిరుగులేని శక్తిగా రూపొందించడానికి తాము ఎప్పుడూ ముందంజలో ఉంటామని తెలియజేస్తూ యనమల భాస్కర్ పదవి రావడం ప్రతి జనసేన కార్యకర్తకు సంతోషాన్ని కలిగిస్తుందని ఆనాల సునీల్ కుమార్ తెలియజేశారు.



# భక్తి శ్రద్ధలతో సామూహిక వరలక్ష్మీ వ్రతం

### - మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీరధర్మజ వేంకటాద్రి స్వాములవారి ఆధ్వర్యంలో తొలిసారిగా ఘనంగా నిర్వహణ

**బ్రహ్మంగారిమఠం- సూర్య వాస్తవం :** జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల వారి మఠం ప్రాంగణంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీరధర్మజ వేంకటాద్రి స్వాములవారి ఆధ్వర్యంలో వారి ధర్మపత్ని మాత ఉమాదేవి చేతుల మీదుగా వ్రత పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. మఠాధిపతుల సోదరులు దత్తాత్రేయ స్వాములవారు వారి ధర్మపత్ని రాధా సతీసమేతంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మఠంలో తొలిసారిగా సామూహికంగా వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించడంతో స్థానిక మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు సామూహిక కుంకుమార్చనలు అభిషేకాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం ఆచరించే వరలక్ష్మీ వ్రతం అత్యంత పవిత్రమైనదని లక్ష్మీదేవిని భక్తిశ్రద్ధలతో పూజించడం ద్వారా కుటుంబ సౌభాగ్యం ఆయురారోగ్యాలు ఐశ్వర్యం కలగడంతో పాటు అష్టలక్ష్ముల అనుగ్రహం లభిస్తుందని నిర్వాహకులు తెలిపారు.



సుమంగళీ ప్రాప్తి కుటుంబ సౌభాగ్యం సంతానాభివృద్ధి ధనధాన్య సమృద్ధి కలగాలని కోరుకుంటూ మహిళలు ఈ వ్రతాన్ని ఆచరిస్తారని పేర్కొన్నారు అందరికీ వరలక్ష్మీ వ్రత భాగ్యం కల్పించాలనే సదాశయంతో మఠం ఆధ్వర్యంలో సామూహికంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు పూజా కార్యక్రమాలను మఠ ఆస్థాన ఆధ్వర్యులు అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు కార్యక్రమానికి హాజరైన స్థానిక పెద్దలు విలేఖరులను మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీరధర్మజ వేంకటాద్రి స్వాములవారు దుశ్శాలువాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**తొలిసారి నిర్వహించడం ఆనందంగా ఉంది:**

మఠంలో ఇంతటి ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించడం ఇదే తొలిసారని ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని స్థానిక భక్తులు సంతోషం వ్యక్తం చేశారు అలాగే వరుణ్ హై స్కూల్ కరెస్పాండెంట్ ఇవి రమణారెడ్డి ఆదేశాల మేరకు వరుణ్ హైస్కూల్ విద్యార్థినిలు టీచర్లు వరలక్ష్మి వ్రతంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు అంతకు ముందు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దర్శిం చుకున్నారు విద్యార్థినిలకు మఠం యాజమాన్యం ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసి తీర్థ ప్రసాదం లు అందజేశారు.



# తుగ్గలి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం....!

### - గొర్రెల మందపైకి దూసుకెళ్లిన లారీ.. 80 గొర్రెలు మృతి



**పత్తికొండ రూరల్ - సూర్య వాస్తవం :** తుగ్గలి మండలంలోని గిరిగేట్ల--మదనంతపురం మధ్య రాజస్థాన్ డాబా సమీపంలో బెంగళూరు--మంత్రాలయం ప్రధాన రహదారిపై శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వచ్చిన ఓ లారీ అదుపుతప్పి రహదారి పక్కన వెళ్తున్న గొర్రెల మందను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సుమారు 80 గొర్రెలు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. భారీ సంఖ్యలో మూగజీవాలు మృతి చెందడంతో గొర్రెల కాపరులు, స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలు, నష్టానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పునబాకలో 'గుడ్ మార్నింగ్'పై కూటమి నేతల అభ్యంతరం

### - ప్రశాంతంగా ఉన్న గ్రామంలో రాజకీయ ఉద్రిక్తతలు సృష్టించొద్దని హితవు

### - ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు అడ్డంకులు సృష్టించవద్దని డిమాండ్



**పెళ్లకూరు- సూర్య వాస్తవం:** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలంలో ప్రశాంతంగా ఉన్న పునబాక గ్రామంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'గుడ్ మార్నింగ్ పెళ్లకూరు' కార్యక్రమం పేరుతో రాజకీయ ఉద్రిక్తతలు సృష్టించ వద్దని కూటమి నాయకులు హితవు పలికారు. బుధవారం పునబాక పంచాయతీలోని పీసీటీ ఖండిగ ప్రాంతానికి వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించేందుకు రావడంతో కూటమి నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. జనసేన నాయకుడు తాళ్లరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉంటున్న ప్రజల మధ్య గొడవలు సృష్టించవద్దని కోరారు. 'గుడ్ మార్నింగ్' కార్యక్రమాన్ని రద్దు చేసి గ్రామంలో ప్రశాంత వాతావరణాన్ని కొనసాగించాలని అన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు అడ్డంకులు సృష్టించడం సరికాదన్నారు. చిల్లకూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు రాకేష్‌రెడ్డిని బెదిరించడం వంటి చర్యలను ఖండించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ప్రభంజనం సృష్టిస్తుందని పేర్కొన్నారు. టీడీపీ సీనియర్ నాయకుడు పునబాక పోలయ్య మాట్లాడుతూ ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు తీసిన గోతికి పూజలు నిర్వహించడాన్ని అవమానకరంగా భావించి 'గుడ్ మార్నింగ్' కార్యక్రమాన్ని అడ్డుకున్నామని తెలిపారు. బయట ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలను తీసుకొచ్చి గ్రామంలో అలజడి సృష్టించడం సరికాదన్నారు. ఎన్టీఆర్ అందించిన సేవల వల్ల రైతులు, మహిళలు ఎంతో లబ్ధి పొందారని, ఆయన విగ్రహ ఏర్పాటుకు అడ్డంకులు కల్పించవద్దని కోరారు. కూటమి నాయకుడు యాగాని బిన్నీ మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లోకి వచ్చి ఎస్సీ, ఎస్టీ వర్గాల మధ్య విభేదాలు సృష్టించడం మంచిపద్ధతి కాదన్నారు. రాజకీయ కార్యక్రమాల కారణంగా గ్రామాల్లో పరస్పర విభేదాలు పెరిగి భవిష్యత్తులో ఘర్షణలకు దారితీసే పరిస్థితి రాకుండా చూడాలని సూచించారు. ఇకనైనా 'గుడ్ మార్నింగ్' కార్యక్రమాన్ని నిలిపివేసి మండలంలో ప్రశాంత వాతావరణాన్ని కొనసాగించాలని కోరారు. టీడీపీ నాయకుడు లోకేష్ నాయుడు మాట్లాడుతూ పునబాక పంచాయతీలో నిర్వహించిన కార్యక్రమం ద్వారా అన్నదమ్ముల్లా ఉంటున్న ప్రజల మధ్య గొడవలు సృష్టించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. సులూరుపేట నియోజకవర్గంలోని ఇతర ప్రాంతాల్లో ఇటువంటి కార్యక్రమాలు లేవని, రాజకీయ ప్రయోజనాల కోసం గ్రామాల్లో ఉద్రిక్తతలు సృష్టించవద్దని సూచించారు. టీడీపీ నాయకుడు తాళ్ల హరి మాట్లాడుతూ స్థానికంగా ఉన్న వైఎస్సార్‌సీపీ నాయకులతోనే కార్యక్రమాలు నిర్వహించుకోవాలని, ఇతర ప్రాంతాల నుంచి వ్యక్తులను తీసుకువచ్చి గ్రామంలో గొడవలు పెట్టవద్దని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజలు పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా రాజకీయ పార్టీలు సంయమనం పాటించాలని కోరారు. గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అన్ని వర్గాల నాయకులు సంయమనం పాటించాలని కూటమి నాయకులు విజ్ఞప్తి చేశారు.




PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS ADDRESS : H/No C/ 33 Near Ring road Cattamanchi school opposite Kurnool ANDHRAPRADESH-518001,CELL : : 9885404140 ( ASSOCIATE EDITOR -Mohammad Shafi Ahamad 9948461699 )